ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 07, జులై 2024 16 పేజీలు






# మనకే..!

-ఐదు గ్రామపంచాయతీలను ఇవ్వండి
-అడిగిన తెలంగాణ ప్రభుత్వం
-సానుకూలంగా స్పందించిన ఏపీ సీఎం
-కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని నిర్ణయం
-త్వరలోనే ఆర్డినెన్స్‌కు అవకాశం
-ఐదు పంచాయతీలతో సహా అనేక అంశాలు చర్చించాం -డిప్యూటీ సీఎం భట్టి

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలంకు చెందిన ఆంధ్రలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలు ఎట్టకేలకు తిరిగి తెలంగాణ భద్రాచలంలో కలిపేందుకు సానుకూల వాతావరణం ఏర్పడింది. విభజన అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడులు శనివారం హైద్రాబాద్‌లో భేటీ అయ్యారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్



16వ పేజీలో...

## గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి

-జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్

16వ పేజీలో...












# ఆ ఐదు మళ్ళీ మనకే ...!

(మొదటి పేజీ తరువాయి..)

దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. రెండు రాష్ట్రాల సీఎంలతో పాటు, ఆయా రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఎంల భేటీలో విభజనకు సంబంధించి అనేక అంశాలు చర్చకు దారి తీసాయి. ఇందులో ప్రధానంగా భద్రాచలంకు చెందిన ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలకు సంబంధించిన చర్చ కూడా జరిగింది. భద్రాచలం మండలానికి చెందిన గత ఐదు పంచాయతీలు ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నంలను తెలంగాణకు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీనిపై ఏపీ సీఎం కూడా సానుకూలంగా స్పందించారని సమాచారం. దీనిపై కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని ఇరువురు సీఎంలు అంగీకరించినట్లు తెలిసింది. ఇది ఆచరణకు నోచుకున్నట్లయితే త్వరలోనే కేంద్ర క్యాబినెట్‌లో ఆమోదం పొంది ఆర్డినెన్స్ రూపంలో ఈ ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలిసే అవకాశం ఉంది. ఇదే జరిగితే గత పదేళ్ళుగా ఆయా గ్రామపంచాయతీల ప్రజల ఇక్కట్లు ఇక తొలగనున్నాయి. ఐదు గ్రామపంచాయతీల్లో భద్రాచలంలో కలిస్తే భద్రాచలంకు మళ్ళీ పూర్వవైభవం వస్తుంది. పుణ్యక్షేత్రం భద్రాచలం అభివృద్ధి బాట పట్టనుంది. స్థల సమస్య తొలగి శ్రీసీతారామచంద్రస్వామి వారు సతీసమేతంగా సంచరించిన పుణ్యనేల ఇక పరవశించనుంది. ఈ ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలపాలని ఆ ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు మొదటి నుంచి డిమాండ్ చేస్తూ వస్తున్నారు. భద్రాచలంకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు కూడా ఇందుకు సంబంధించి పోరాటాలు నిర్వహిస్తూ వచ్చారు. ముంపు విభజనతో భద్రాచలం నియోజకవర్గానికి చెందిన భద్రాచలం రూరల్, కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు ఒడలాలు పూర్తిగా ఆంధ్రలో కలిసిపోయాయి. అదేవిధంగా బూర్గంపహాడ్‌లోని కొంత ప్రాంతం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు కూడా ఆంధ్రలో కలిశాయి. మిగతా ప్రాంత ప్రజలు ఆంధ్ర రాష్ట్రంతో కలిసి ముందుకు సాగుతుండగా .. ఈ ఐదు గ్రామపంచాయతీల ప్రజలు మాత్రం తమనకు తెలంగాణలోనే ఉంచాలని, ప్రధాన డిమాండ్ చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు సానుకూల వాతావరణం కనిపిస్తూ ఉండడంతో ... త్వరలో ఈ గ్రామపంచాయతీలు తెలంగాణ పరంకానున్నాయి.

**-ఐదు పంచాయతీలతో సహా అన్ని అంశాలు చర్చించాం**

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో భద్రాచలంకు చెందిన ఐదు గ్రామపంచాయతీలతో సహా అనేక అంశాలను చర్చించామని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం భట్టి నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో కొన్ని విషయాలు వెల్లడించారు.

రెండు రాష్ట్రాల మధ్య ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి త్వరలోనే అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తామని, అవసరమైతే మంత్రుల కమిటీ ఏర్పాటు చేస్తామని, వీటి ద్వారా సమస్య పరిష్కారం కాకపోతే మరో మారు ముఖ్యమంత్రి సమావేశం జరుగుతుందని భట్టి పేర్కొన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీల వ్యవహారం చర్చకు వచ్చిందా అన్న ...? ఓ పాత్రికేయుని ప్రశ్నకు .. భట్టి విక్రమార్క ఈ ఒక్క విషయమే కాదు .. అనే విషయాలు చర్చకు వచ్చాయని భట్టి బదులిచ్చారు.

# మొక్కలు నాటడంలో ఖమ్మం జిల్లానే రాష్ట్రంలో టాప్

**మొక్కలు నాటేది పండుగల జరపాలి**

**సమీక్ష సమావేశంలో రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్**



**ఖమ్మం, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వర్షాలు మొదలవడంతో ప్లాంటేషన్ ఒక పండుగలా చేపడుతున్నట్లు రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి వన మహోత్సవంపై అధికారులతో అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడంలో ప్రతిసారి ఖమ్మంజిల్లానే టాప్‌గా నిలస్తుంద న్నారు. జిల్లా లక్ష్యం 31.06లక్షల మొక్కలు నాటడం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గతంలో నాటిన మొక్కల సంరక్షణ చేయాలని, చనిపోయిన మొక్కలస్థానే కొత్త మొక్కలు నాటాలని అన్నారు. లక్ష్యం సాధన మాత్రమే కాక, పూర్తిలో నాణ్యత పాటించాలన్నారు. గతంలో ఏ ప్రాంతంలో ఏ మొక్క బాగుగా పెరిగింది. ఏ ప్రాంతంలో ఏఏ మొక్కలు నాటాలి, ఏ మొక్కలు మనుగడ పొందుతాయో చూడాలన్నారు. మంచి సమయంలోగా మొక్కలు నాటితే మనుగడకు ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు, యువత, పిల్లలు అన్ని వర్గాల వారిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. మొక్కల ప్రాదాన్యతపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా రోడ్ మ్యాప్‌ను అనుసరించి, ప్లాంటింగ్ కాని, ప్రాంతాల్లో ప్లాంటింగ్ చేయాలన్నారు. సింగరేణి స్థలాల్లో పచ్చదనం పెరిగేలా ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో మునగ, నిమ్మ, కరివేపాకు మొక్కలు ఖచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. డిమాండ్ మేరకు మొక్కలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రాధాన్యత కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాకు 31.06లక్షల మొక్కలునాటే లక్ష్యం ఉన్నట్లు ఇట్టి లక్ష్యాన్ని వివిధ శాఖల పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అటవీశాఖ ద్వారా 7.60లక్షలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థచే 10లక్షలు, నీటి పారుదల శాఖచే 1.06లక్షలు, వ్యవసాయశాఖచే 2.70లక్షలు, ఉద్యానవన పట్టుపరిశ్రమల శాఖ ద్వారా 1.80లక్షలు, ఎక్సైజ్‌శాఖచే 60వేలు, మున్సిపాలిటిల ద్వారా 4.78లక్షలు, విద్యాశాఖచే 38వేలు, పరిశ్రమల శాఖచే 30వేలు, గనుల శాఖచే 60వేలు, విద్యుత్, సింగరేణిల ద్వారా 1.32లక్షల మొక్కలు నాటుటకు ప్రణాళిక చేసినట్లు ఆయన అన్నారు. స్థలాల ఎంపిక జాగ్రత్తగా చేయాలని, నాటడమే కాక వాటి నిర్వహణ, సంరక్షణకు అనువుగా ఉండేట్లు చూడాలన్నారు. వచ్చే 3 సంవత్సరాలకు నిర్వహణ చర్యలపై ఇప్పుడే కార్యచరణ చేయాలన్నారు. ప్రతి స్థలానికి ఒక బాధ్యత గల వ్యక్తిని కేటాయించి, అతని నుండి మొక్కల పరిస్థితిపై పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ మండల, డివిజన్ జిల్లా స్థాయిలో అధికారులు మొక్కలు నీరు అందించడం, సంరక్షణపై పర్యవేక్షణ చేయాలన్నారు. అవెన్యూప్లాంటేషన్‌పై దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్‌తీగల క్రింద మొక్కలు నాటడం లాంటిది చేయకూడదన్నారు. రవాణాకు ఖర్చు ఎక్కువ కాకుండా మొక్కలు నాటుటకు గుర్తించిన స్థలానికి దగ్గరలోని నర్సరీలను మొక్కల పంపిణీకి ట్యాగ్ చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలు,లే అవుట్లు, కెనాల్స్, రైతు వేదికలు తదితర ప్రదేశాలపై దృష్టి పెట్టాలన్నారు. వచ్చే బుధవారం కల్లా లక్ష్యం పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్ద్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2015 నుండి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి గత సంవత్సరం వరకు 14.87కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌కి ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. సైట్, లోకేషన్, నర్సరీల వారిగా కార్యక్రమం పూర్తికి టై అప్ చేసినట్లు తెలిపారు. విఐపి ప్లాంటేషన్‌కి ప్లాన్ చేస్తే, అటవీ శాఖ అధికారులను పంపి మొక్కలు నాటుటకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఈవో ఎస్.వినోద్, డిపిఓ హరికిషన్, జిల్లా విద్యాదికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్‌కుమార్, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సరిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెరువులోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

**మద్యం మత్తులో డ్రైవర్ నిర్వాకం**



**రఘునాథపాలెం, జులై 26, ప్రభాతవార్త:** మద్యం మత్తులో డ్రైవర్ నిర్వాకం వల్ల పెను ప్రమాదం తప్పింది. అతివేగంతో బస్సు నడపడం వల్ల డ్రైవర్ గాయపడ్డ సంఘటన శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథ పాలెం మండలం వేపకుంట్ల చెరువు కట్ట వద్ద అతివేగంగా బస్సు డ్రైవరు నడపడంతో ప్రైవేట్ బస్సు చెరువులో దూసుకెళ్లింది. ఖమ్మంనగరం లోని బల్లెపల్లి చెందిన ఈ బస్సు చెరువు కట్టమీదకి రాగానే పల్టి కొట్టింది. స్కూల్ పిల్లలను ఎక్కించుకొని చింతగుర్తి మీదుగా వేపకుంట్ల వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం డ్రైవర్ ఎడవల్లి నాగేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. క్లీనర్ వీరబాబు స్వల్పగాయాలు అయ్యాయి.



# స్టడీ అవర్స్‌ను సక్రమంగా నిర్వహించాలి

**-విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**-ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::** గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ద్వారా జారీ అయిన ఉత్తర్వుల ప్రకారం తప్పనిసరిగా రాత్రిపూట సబ్జెక్ట టీచర్లు విద్యార్థినిలకు అందుబాటులో ఉంచి, స్టడీ అవర్స్‌లో విద్యార్థినిలకు సబ్జెక్టులలో వచ్చే సందేహాలు నివృత్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట అదికారి బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం రాత్రి బూర్గంపహాడ్ మండలంలోని ఏజీహెచ్‌ఎస్ గిరిజన సంక్షేమం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని తరగతి గదులు, వంట గదులు, డార్మెటరీ పరిసరాలను పరిశీలించారు. పిల్లల చేత సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను ఆయన పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తాజా కూరగాయలతో మెనూ ప్రకారం ప్రతి రోజు తప్పనిసరిగా భోజనం అందించాలని అన్నారు. రాత్రిపూట పిల్లలను బయటకు పంపకూడదని, పాఠశాల ఆవరణ, డ్రైనేజీలలో నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో రాత్రిపూట విషపూరితమైన పాములు, తేళ్ళు సంచరిస్తూ ఉంటాయని, పాఠశాలలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యాయర్దినిల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని నఅన్నారు. సబ్జెక్ట టీచర్లు బోధిస్తున్న పాఠాలు అర్ధం అవుతున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా వచ్చిన టైం టేబుల్ ప్రకారం సమానికి పాఠశాలలు నిర్వహించి సబ్జెక్ట టీచర్లను వంతుల వారీగా డ్యూటీలు వేసి, రాత్రి పూట తప్పనిసరిగా విద్యార్థినిల చేత పాఠాలు చదివించాలని అన్నారు. హెచ్‌ఎంతో మొదలుకొని సబ్జెక్ట టీచర్లందరూ స్థానికంగా ఉండాలని, అలాగే పాఠశాలల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రోజు విద్యార్థినిలను వైద్య పరీక్షలు చేయాలని, ఎవరైనా విద్యార్థినిలు అస్వస్థతగా ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకుని పోయి ఆమెను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వౌద్య పరీక్షలు చేయించాలని అన్నారు. విద్యార్థినిల యొక్క అందరి పేర్లు ప్రత్యేకమైన రిజిష్టర్‌లో సంబంధిత ఏఎన్ఎం నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యార్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సంబంధిత హెచ్.ఎం.వార్డెన్ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థినికి సికిల్‌సెల్ అనీమియా నిర్ధారణ పరీక్షలు చేయించాలని ఆయన హెచ్‌ఎంకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయుడు భూక్యా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**




మహిళా శిశు సంక్షేమ అధికారిని వేల్పుల విజేత ఆదేశాల మేరకు మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో.ఆర్డినేటర్ సంతోష రూప, జెండర్ స్పెషలిస్టు ఎస్కే జహేదలు కలిసి శనివారం భద్రాచలంలో సిద్ధార్ధ ఒకేషనల్ కాలేజీ, మహాత్మగాంధీ జ్యోతిరావుభా పులే జూనియర్ కాలేజీలో సంకల్ప 100డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు అత్యవసర సమయాలలో, వారి భద్రతకు సంబంధించిన శాఖల నెంబర్లపై, బాలల హక్కులపై, ప్రస్తుతం మారిన చట్టాలపై భారతీయ న్యాయ సంహితి, సైబర్ నేరాల గురించి ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సఖి టీం, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు



కొత్తగూడెం, జూలై 6 - (ప్రభాతవార్త): బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్‌పై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పార్టీ శ్రేణులు హెచ్చరించారు. దమ్మపేట మండలంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులను సస్పెండ్ చేయడాన్ని జీర్ణించుకోలేని కొందరు జిల్లా అధ్యక్షుడిపై అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పార్టీలో కొందరు మాజీ జిల్లా నాయకులు తెర వెనుక ఉండి ఈ విధంగా తప్పుడు రాజకీయం చేస్తున్నారని, అటువంటి వారు పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా జిల్లా అధ్యక్షుడిగారిపై తెరవెనుక ఉండి కుట్రలు చేయిస్తున్న మాజీ జిల్లా నాయకులపై రాష్ట్ర పార్టీ దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మడివి రవి, జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొలిగిపోకు మునలయ్య, అశ్వారావుపేట నియోజకవర్గం కన్వీనర్ జి.శ్రీనివాస్, అశ్వారావుపేట నియోజకవర్గ ఐదు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

కొత్తగూడెం క్రైం, జూలై 6 - (ప్రభాతవార్త):



శుక్రవారం రాత్రి సుమారు 11.15 గంటల సమయంలో కొత్తగూడెం నుంచి వెళ్తున్న రైలుకు హేమచంద్రాపురం రైల్వే గేటు సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి పురుషుడు (30-35 సంవత్సరాలు) భద్రాచలం రోడ్ నుంచి డోర్నకల్ వైపు వెళ్తున్న మణుగూరు రైలుబండికి ఎదురుగా వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని వయస్సు 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉంటుంది. ఛామనఛాయ రంగు, కోలముఖం, బట్టతల, నలుపు, తెలుపు రంగు టీ షర్ట్, తెలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. నడుముపై మొలతాడు ఉంది. తలకు బలమైన గాయం కావడంతో రక్తస్రావం అయి మృతి చెందినట్లు డిప్యూటీ స్టేషన్ మేనేజర్ ఫజర్యాదు మేరకు రైల్వే ఎస్సై భాస్కర్‌రావు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు 8712658589, 9494790619, 989025481 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి: ఎంపీపీ



చండ్రుగొండ, జూలై 6 - (ప్రభాతవార్త): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీపీ బానోత్ పార్వతి కోరారు. ఎంపీపీ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో కొన్ని పంచాయతీల అధికారులు, సిబ్బంది మొక్కుబడిగా పాల్గొనడం లేదనే ఆరోపణలు వస్తున్నాయని, ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా లాంటి జ్వరాలు ప్రబలకుండా పంచాయతీ అధికారులతో పాటు వైద్యాధికారులు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. విద్యా, విద్యుత్, పౌర సరఫరాలు శాఖలపై ప్రధానంగా సమీక్ష సాగిందని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అశోక్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎస్‌డీ రసూల్, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, ఎంపీటీసీలు దారా వెంకటేశ్వరరావు, లంకా విజయలక్ష్మీ, సంగొండి కుమారి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమితులైన కొత్వాలకు అభినందన వెల్లువ



పాల్వంచ, జూలై 6 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమితులైన డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావుకు అభినందనల వెల్లువలా సాగింది. శనివారం పాత పాల్వంచలో కొతనఅవల స్వగృహానికి కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు వందలాది సంఖ్యలో పాల్గొని కొత్వాలను శాలువతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. శుభాకాంక్షలు తెలిపారు. తనకు రాష్ట్ర పదవి వచ్చేలా సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ పీటీసీ యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న, బద్ది కిషోర్, సాదం రామకృష్ణ, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర్‌రావు, కాపర్తి వెంకటాచారీ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

అన్నపురెడ్డిపల్లి, జూలై 06, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో అప్పుల బాధ భరించలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నసంఘటన శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలియజేసిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన పిట్టల లక్ష్మయ్య (45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని, వ్యవసాయంలో పెట్టుబడులు ఎక్కువై అప్పులు అవటంతో గతంలో ఒక ఎకరం పొలం అమ్మి కొంత అప్పులు తీర్చినాడని, అయినాఅప్పులు తీరక పోవటంతో చేసేది ఏమీ లేక మనస్థాపంతో గ్రామ శివారులోని తన వ్యసాయ భూమివద్ద పురుగుల మందు తాగటంతో అక్కడి కక్కడే మృతి చెందినట్లు తెలియజేశారు. కుటుంబ సభ్యుల పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలియజేశారు.

## త్రివేణిలో వనమహోత్సవ వేడుకలు



లక్ష్మీదేవిపల్లి, జూలై 6 - (ప్రభాతవార్త): త్రివేణి పాఠశాల ఆవరణలో వనమహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వనాలు మానవ మనుగడకు జీవనాధారమైన చెట్లు, అడవుల సంరక్షణ ధ్యేయంగా జూలై మొదటి వారంలో 1950 సంవత్సరం నుంచి అప్పటి కేంద్ర వ్యవసాయ మంత్రి మున్షీనేతృత్వంలో ఈనాటి వరకు కొనసాగుతుందని అన్నారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, గొల్లపూడి జగదీస్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైపీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు



చండ్రుగొండ, జూలై 6 - (ప్రభాతవార్త): విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ప్రవరనతన వైపు అడుగులు వేయాలనే ఆలోచనతో ఏడుగురు సభ్యులతో కలిసి యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్ఎం ఎండీ వాజీద్ తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్‌శాఖ ఆదేశాల మేరకు పాఠశాలలోని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ పాఠశాలలోని విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం సురేష్‌బాబు, జాఫర్, మధుసూదన్‌రావు, సతీష్, మేఘన, సంతోష్, హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, కానిస్టేబుల్ శివ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో హరితహారం



పాల్వంచ టౌన్, జూలై 6 - (ప్రభాతవార్త): రాష్ట్ర బీజేపీ నాయకుల పిలుపు మేరకు జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ, ఒడ్డుగూడెం కాలనీల్లో విస్తృతంగా మొక్కలు నాటారు. బీజేపీ పట్టణ నాయకులు దున్నపుటల రాజు, వీరన్న, కాల్వ ప్రసాద్, తిరుపతయ్య, గంగపురి శ్రీను, ప్రతాప్, బాలు, గిరిగౌడ్, కాల్వ సుధాకర్‌లు పాల్గొన్నారు.

## పురుగు మందు యువకుడి మృతి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): మండలంలోని పెద్దకమలాపురం గ్రామానికి చెందిన వర్సా సాయిబాబా (20) పురుగుమందు సేవించి మృతిచెందాడు. గత రెండు రోజులుగా మృతుడు సాయిబాబు తన భార్యతో తగాదాలు పడుతూ శుక్రవారం సాయంత్రం సమీప పొలంలోకి వెళ్ళి పురుగుమందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా సమీప బంధువులు అతనిని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలి

-మండల అధికారులకు ఎమ్మెల్యే పాయం ఆదేశం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పినపాక నియోజకవర్గం మండలాధికారులు ఆదేశించారు. మండల పర్యటనలో భాగంగా మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి మండల పంచాయతీ అధికారులతో అయినా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల పరిధిలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతి పంచాయతీలలో డ్రైనేజీ పూడికలు తీయించాలని ఆదేశించారు. దోమల బ్యాటరీ చింతకుంట విధిగా దోమల మందు పిచికారి చేయించాలని పేర్కొన్నారు. తాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని త్రాగునీరు కలుషిత ం కాకుండా గ్రామాల్లోని ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలని తెలియజేశారు. ప్రతి వీధి నందు విధిగా బ్లీచింగ్ చెల్లించాలని విధులు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు అని పంచాయతీ ఎలా ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ఆదేశించారు.



## కరెంటు కోతలపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా జరుగుతున్న విద్యుత్ అంతరాయాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం ముందస్తుగానే అందించాలని పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు సంబంధిత విద్యుత్ శాఖ ఏడీ,ఏఈ అధికారులకు ఆదేశించారు. ఏవైనా లోటుపాట్లు ఉన్నా సరే సోషల్ మీడియా వేదికగా ప్రజలకు తెలియపరచాలని, విద్యుత్ కోతలు లేకుండా మరమ్మత్తులు, ఇతరాత్ర పనులు త్వరిత గతిన సరిచూసుకోవాలని సూచించారు.

## అనాథ ఆశ్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం వేపలగడ్డ గ్రామంలో జీవజల్‌ట్రస్ట్ వారి న్యూ హోప్ ట్రైబల్ చిల్డ్రన్స్ హోమ్ అనాథ ఆశ్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా జీవజల ట్రస్ట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్‌ల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :



2024 –2025 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో (జూనియర్ ఇంటర్) మిగిలిన సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఇటీవల 10వ తరగతి (2023 –2024) విద్యా సంవత్సరం పూర్తి అయిన అభ్యర్థులు తప్పకుండా తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈ నెల 10వ తేదీ ఉదయం 9 గంటలకు బాలబాలికలు స్పాట్ కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరు కావాలని తెలియజేశారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ తుమికి వెంకటేశ్వరరావు సూచించారు.

## అడవులను రక్షించుకోవడమే మన బాధ్యత

-ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



అడవులను రక్షించుకోవడమే మన బాధ్యతగా భావించాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామంలో తెలంగాణ రెసిడెన్షియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అధికారులు, ఉపాధి హామీకూలీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అడవులతోనే మానవ మనుగడ ముడిపడి ఉన్నదని, అడవులను రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. నానాటికి అడవులు అంతరించిపోతుండడంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, తద్వారా వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విధిగా ఇంటింటికి మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ, స్థానిక పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, ఈజీఎస్ ఏపీవో, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డా.బాబుజగ్జీవన్‌రామ్‌కు ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భారతదేశ ఉపప్రధాని డా.బాబుజగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా శనివారం రాజుపేట కాలనీ నందు మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, ఎస్పీపీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్ మాట్లాడుతూ .. దేశంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం సంఘం సంస్కర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని, ఆయన ప్రవేశ పెట్టిన చట్టాలను సక్రమంగా అమలు చేసేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొప్పుల తిరుపతి, మేకల లత, కమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, మేడ్చల్ లక్ష్మణ్, కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైగా రాజేష్ బాధ్యతలు స్వీకరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ నూతన ఎస్సైగా రాజేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై సుమన్ బదిలీపై కొత్తగూడెం సీసీఎస్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్‌కు సిబ్బంది పుష్పగుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం ఖమ్మం పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన సోమేశ్వరరావు, కమల దంపతులు రూ.50వేల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## ఘనంగా డా.బాబుజగ్జీవన్‌రావు వర్ధంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భారతదేశ ఉపప్రధాని డా.బాబుజగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలోని ఒక కార్యక్రమంలో జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు అలవాల రాజా మాట్లాడుతూ .. దేశంలో అట్టడుగు వర్గాల అభివృద్ధికి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం సంఘ సంస్కర్తగా స్వాతంత్ర్య సమర యోధుడిగా, దేశ ఉపప్రధానిగా జగ్జీవన్ రావు చేసిన సేవలను కొనియాడారు. ఆ సంఘం నాయకులు కొప్పుల తిరుపతి, కమ్మగిరి వెంకటేశ్వర్లు, మేకల లత, తోట ప్రభాకర్, మేడ్చల్ లక్ష్మణ్, కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, పాల్గొన్నారు.

## 8న ఉచిత నేత్రవైద్య పరీక్షలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంలోని పాత ఎల్‌పీసీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం నందు వరంగల్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఈ నెల 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాటరాక్ట్ కలిగిన వారు (శుక్లాలు) అదే రోజు ఆసుపత్రిలో వారి వాహనంలో వరంగల్ తీసుకుని ఆపరేషన్ చేసి తిరిగి తీసుకుని వచ్చి కార్యాలయం వద్ద దింపుతారని, అదేవిధంగా ఆపరేషన్ అనంతరం ఉచిత భోజనం, వసతి కల్పించి, ఉచిత మందులు ఇస్తారని తెలియజేశారు. కావున పరీక్షలు చేసుకోవాలనుకున్న వారు తప్పనిసరిగా హెల్త్‌కార్డులు తీసుకురావాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, హెల్త్ కార్డు కలిగిన పోలీసు, జర్నలిస్టులకు పరీక్షలు చేయించుకోవచ్చునని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య, ఉపాధ్యక్షుడు చంద్ర సుబ్బయ్యచౌదరి, ఎస్.రాజబాబు, టి.శివప్రసాద్, నాయకులు నాళం సత్యనారాయణ, బి.రాజు, కిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణను అడ్డుకుంటేనే సింగరేణి సంస్థకు మనుగడ: సాబీర్‌పాషా



<u>కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త:</u>
బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణను అడ్డుకునేంటేనే సింగరేణి సంస్థ మనుగడ ఉంటుందని, కోల్‌బెల్టు ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. తెలంగాణలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌తో పాటు ఇతర బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు చేపట్టనున్న రిలే నిరాహార దీక్షల తొలిరోజు శిబిరాన్ని శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కుబేరులకు కట్టబెట్టి మరింత కుబేరులను చేసే చర్యలకు పాల్పడుతోందని, ఇది పరోక్షంగా ఆర్థిక నేరానికి పాల్పడటమేనని అన్నారు. ప్రజలకు చెందాల్సిన బొగ్గు నిక్షేపాలు బడాబాబులకు కట్టబెడతామంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. బొగ్గు వెలికితీతలో సుధీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను కాదని లాభాల కోసం పనిచేసే ప్రభుత్వేతర ప్రైవేట్ సంస్థలకు బొగ్గు బ్లాకులను అప్పగించడం పరోక్షంగా సింగరేణి సంస్థను నిర్వీరనయం చేసే చర్యల్లో భాగమేనని అన్నారు. బొగ్గుగనుల వేలం పాటను నిరిసిస్తూ చేపట్టిన వారం రోజుల నిరసన దీక్షలు విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, వీరస్వామి, మల్లికార్జున్‌రావు, ఎస్‌వీ రమణమూర్తి, గట్టయ్య, రాము, కిష్టఫర్, సందెబోయిన శ్రీనివాస్, నాగేశ్వరరావు, చంద్రయ్య, బండారు మల్లయ్య, నాగయ్య, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం



<u>కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త:</u>
102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు ఆధ్వర్యంలో సహకార జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ బ్యాంకు మేనేజర్ శాంతిరాగమయి, ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యా రాంబాబు, చుంచుపల్లి మాజీ ఉప సర్పంచ్ ధర్మరాజుల శ్రీహరి, సంఘ సెక్రటరీ పండ్ల సారయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎస్పీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు హత్య హేయమైన చర్య

<u>కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త:</u>



తమిళనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... ఆర్మ్‌స్ట్రాంగ్ మరణం బహుజన సమాజానికి ఒక తీరని లోటని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే స్పందించి దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు బహుజన యోధుడుగా గుర్తింపు పొంది పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఆర్మ్‌స్ట్రాంగ్ కృషి చేశారని, ఆయన ఎదుగుదలను ఓర్వలేని దుండగులు హత్య చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.

# గొత్తికోయ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం



<u>లక్ష్మీదేవిపల్లి, జూలై 6 - ప్రభాతవార్త:</u>
జిల్లా ఎస్పీ ఆదేశాల మరకు కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది మండలంలోని గొత్తికోయ గ్రామమైన గంద్రబంధం, బాసగుంపు గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నఇర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్తవారు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజలు అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రతీ కుటుంబానికి రెయిన్ కోట్లు, దుప్పట్లు, దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రరమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డిలు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులు నియామకానికి ధరఖాస్తులు

<u>లక్ష్మీదేవిపల్లి, జూలై 6 - ప్రభాతవార్త:</u>
కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హవీలా పేర్కొన్నారు. కళాశాలలో రాజనీతి శాస్త్రంలో ఒక పోస్టు, తెలుగులో ఒక పోస్టు, కంప్యూటర్ సైన్స్‌లో ఒక పోస్టు ఉందని, సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులు పొంది ఉండాలని, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. అర్హత కలిగిన వారు 8వ తేదీ సాయంత్రంలోపు ధరఖాస్తులు చేసుకోవాలని, 9వ తేదీన కళాశాలలో సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

# ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి కలెక్టర్ జితేష్ వి పాటిల్





<u>రుద్రంపూర్, జూలై 6 - ప్రభాతవార్త:</u>
ప్రతీ ఒక్కరూ విదిగా మొక్కలు నాటాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని వీఐపీ ప్లాంటేషన్, కిచెన్ గార్డెన్ మొక్కలను నాటడం జరిగింది. పాఠశాల ఆవరణలో మొత్తం వెయ్యి మొక్కలకు గాను జిల్లా కలెక్టర్ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ మొక్కల పరిరక్షణ, హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కరివేపాకు, మునగ, వెలగ, చింత పూల మొక్కలు మహావృక్షాలకు సంబంధించినవి అన్ని రకాలు పూలమ మొక్కలు, మహావృక్షాలకు సంబంధించినవి అన్ని కూడా నాటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో, అదనపు కలెక్టర్ విద్యాచందన, ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపీటీసీలు పరమేశ్వర్, ఆర్తిమక్కడ్, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఎంఈవో జుంకీలాల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత, వార్డు కమిటీ సభ్యులు, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, ఈసీ పిల్లి నాగరాజు, టీఏలు అనిల్‌కుమార్, యశ్వంత్, కోటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కేస్లీ, ఆదినారాయణ, దేవదాస్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.








**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# సింగరేణి అంతర్గత నియామకాలకు రాతపరీక్ష



<u>కొత్తగూడెం సింగరేణి, జూలై6 - ప్రభాతవార్త:</u>
సింగరేణిలో జూనియర్ ఇన్సిపెక్టర్ టీఅండ్ఎస్ గ్రేడ్-డీ కేటగిరిలోని అంతర్గత (ఇంటర్నల్) ఖాళీల భర్తీకి రాతపరీక్షను నిర్వహించారు. శనివారం కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాలలో నిర్వహించిన పరీక్షలను జీఎం పర్సనల్, సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు పరిశీలించారు. సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించామన్నారు. 5ఖాళీల భర్తీకి 27మంది అభ్యర్థులకు హాల్‌టికెట్లను జారీ చేశామని 26మంది హాజరయినట్లు తెలిపారు. అభ్యర్థుల మెరిట్, సీనియారిటీ ఆధారంగా నియామాకాలు చేస్తామన్నారు. పరీక్షా నిర్వహణను డీజీఎం (పర్సనల్) వేణుగోపాలరావు, డీజీఎం (విజిలెన్స్) వీఎన్‌వీఎస్ఆర్.శాస్త్రి, ఎస్‌వోటూజీఎం వేణుమాధవ్, ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్‌హుస్సేన్, పర్సనల్ మేనేజర్ ప్రకాశరావు, డీవైపీఎంలు నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్,ప్రిన్సిపల్ శారదా పర్యవేక్షించారు.

## 20, 21తేదీల్లో సింగరేణి మేనేజ్‌మెంట్ ట్రైనీస్ రాతపరీక్షలు

<u>కొత్తగూడెం సింగరేణి, జూలై6 - ప్రభాతవార్త:</u>
సింగరేణిలో మేనేజ్‌మెంట్ ట్రైనీస్ ప్రత్యక్ష (ఎక్స్‌టర్నల్) నియామకాలకు రాతపరీక్షను నిర్వహిస్తున్నట్లు సంస్థ జీఎం బీఆర్.దీక్షితులు తెలిపారు. 10 కేటగిరిల్లో 272 పోస్టుల భర్తీకి చేపడుతున్న నియామకాలకు అభ్యర్థులకు ఈనెల 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లో కంప్యూటర్ ఆధారితపరీక్ష (సీబీటీ) ఉంటుందన్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్లను సింగరేణి సంస్థ వెబ్‌సైట్లో పొందవచ్చున్నారు. అభ్యర్థుల రిజిస్టర్ మెయిల్ ఐడీ నుంచి హాల్‌టికెట్లను పొందడానికి లింకులను పంపించామన్నారు. పరీక్షాకేంద్రం, పరీక్ష తేదీ, సమయం తదితర వివరాలను పోస్టుల వారిగా హాల్‌టికెట్లలో పొందుపరిచినట్లు తెలిపారు. - పరీక్షలు నిర్వహిస్తున్న పోస్టులు (ఎక్స్‌టర్నల్) : మేనేజ్‌మెంట్ ట్రైనీ ( మైనింగ్ ), మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎఫ్ అండ్ ఏ), మేనేజ్‌మెంట్ ట్రైనీ (పర్సనల్), మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఐఈ), మేనేజ్‌మెంట్ ట్రైనీ (హైడ్రో జియాలజిస్టు), మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్), సబ్ ఓవర్సీస్ ట్రైనీస్, జూనియర్ ఎస్టేట్స్ అధికారి, జూనియర్ ఫారెస్టు అధికారి, జనరల్ డ్యూటీ మెడికల్ అధికారి పోస్టులకు పరీక్షలను నిర్వహిస్తున్నారు.

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తులకు ఆహ్వానం

<u>కొత్తగూడెం కలెక్టరేట్, జూలై6 - ప్రభాతవార్త:</u>
విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం చేయడానికి సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు మైనార్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కొరుతున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు శనివారం ఓ ప్రకటలో తెలిపారు. ఉపకారవేతనాలను ఆశిస్తున్న అభ్యర్థులు ఈ యేడాది 1 జనవరి నుంచి 31జూలై వరకు విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలను పొంది ఉండాలన్నారు. అభ్యర్థులు వారి దరఖాస్తులను ఈనెల 8నుంచి ఆగస్టు 7లోగా ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలు, ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణకు తెలంగాణ ఈపాస్.సీజీజీ.గౌ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

### *తాత్కాలిక ఉద్యోగాల భర్తీకి మెరిట్ జాబితా విడుదల*

వైద్యారోగ్యశాఖ ఒప్పంద ప్రాతిపదికన 73 తాత్కలిక ఉద్యోగాల భర్తీకి మెరిట్ జాబితాను ప్రకటించినట్లు ఆ శాఖ జిల్లా అధికారి భాస్కర్‌నాయక్ తెలిపారు. జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్ కొత్తగూడెం. తెలంగాణ. గౌ.ఇన్, కలెక్టరేట్‌లోని ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచామన్నారు. ప్రకటించిన మెరిట్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలుంటే ఈనెల 8లోగా లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు.

## నెఫ్రోప్లస్ డయాలసిస్ సెంటర్‌ను పూర్తి సౌకర్యాలతో నడపాలి



**కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త:**
సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ఉన్న నెఫ్రోప్లస్ డయాలసిస్ సెంటర్‌ను పూర్తి సౌకర్యాలతో నడపాలని, నిర్లక్షనయం వల్ల సింగరేని ఉద్యోగి మృతి చెందినట్లు ఏఐటీయూసీ నాయకులు ఆరోపించారు. ఈ నెల 5వ తేదీన సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను నిర్వహిస్తున్న నెఫ్రోప్లస్ సంస్థ నిర్వహణ లోపం, నిర్లక్ష్యం కారణంగా డయాలసిస్‌కు వచ్చిన ఇల్లెందు ఏరియాకు చెందిన యాకూబ్ ఖాన్, ఈపీ ఆపరేటర్ నెఫ్రోప్లస్ డయాలసిస్ సెంటర్‌లో హార్ట్ ఎటాక్‌తో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో మరణించడం జరిగింది. ఈ సెంటర్‌లో డాక్టర్ అందుబాటులో లేక కనీసం స్ట్రెచర్ కానీ వీల్ చైర్ అక్కడ అందుబాటులో లేని కారణంగా ఖాన్‌ను క్యాజువాలిటీకి తరలించే సదుపాయం లేనందున ఆయన డయాలసిస్ సెంటర్‌లోనే మరణించారు. దీనిపై ఏఐటీయూసీ నాయకత్వం సింగరేణి ప్రధాన ఆస్పత్రి అడిషనల్ సీఎంవో డాక్టర్ విక్టర్ వందనను వివరణ కోరడం జరిగింది. కొంతకాలంగా నెఫ్రోప్లస్ వారూ రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నట్లుగా వారి దృష్టికి వచ్చినట్లుగా దీనిమీద కంప్లైంట్ చేసినట్లు తెలిపారు. సింగరేణి యాజమాన్యం నెఫ్రోప్లస్ వారితో చేసుకున్న ఎంవోయూ లోపభూయిష్టంగా ఉందని, డాక్టర్ లేకుండా స్ట్రెచర్, వీల్‌చైర్, ఇతర సదుపాయాలు లేకుండా నడిపడం ఏంటని ప్రశ్నించడం జరిగింది. ఎలాంటి పద్దతులు పాటించకుండా నార్మ్స్‌ని గాలికి వదిలేసి ఈ సెంటర్‌ని సిబ్బందికి వదిలి పెట్టి ఎక్కడో ఉండి ఈ సంస్థను నిర్వహిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఖాన్ మరణానికి నెఫ్రోప్లస్ వారే బాధ్యత వహించి మృతుని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని ఈసెంటర్ నిర్వాహకులను పిలిచి మాట్లాడాని డిమాండ్ చేశారు. ఏసీఎంవో ఫిర్యాదు చేస్తామని, మేనేజ్‌మెంట్‌ను పిలిచి మాట్లాడదామని అన్నారు. ఏసీఎంవోను కలిసిన వారిలో నాయకులు వంగ వెంకట్, వీరస్వామి, నాగేశ్వరరావు, ఎస్.శ్రీనివాస్, శాంసన్, లక్ష్మీనారాయణ, మధుకృష్ణ పాల్గొన్నారు.

### జీవోనంబర్ 10ని రద్దు చేయాలి

### - కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ధర్నా



**కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త:**
జీవోనంబర్ 10ని రద్దు చేయాలని, టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష ఇస్తూ కొత్త జీవో జారీ చేయాలని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారీ మాట్లాడుతూ... హెల్పర్లకు ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పినందున పోరాట బాట పట్టాల్సి వచ్చిందని అనర్నారు. గతంలో అంగీకరించిన విధంగా టీచర్‌కు రూ2 లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారని, జీవోనంబర్ పదిని రద్దు చేయాలని, న్యాయబద్ధమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, వెంకటమ్మ, దొడ్డ రవికుమార్, సత్య, భూక్యా రమేష్, ఈసం వెంకటమ్మ, రమ్య, కృష్ణవేణి, తిరుమల, రమణకుమారి పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

**చంద్రుగొండ, జూలై 6 - ప్రభాతవార్త:**
అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి కారకులైన చట్టపర చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ప్రధాన సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వదనద సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నేటి ఆధునిక సమాజంలోను కులవివక్ష కొనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## 20, 21తేదీల్లో సింగరేణి మేనేజ్‌మెంట్ ట్రైనీ్స రాతపరీక్షలు

**కొత్తగూడెం సింగరేణి, జూలై6 - ప్రభాతవార్త:**
సింగరేణిలో మేనేజ్‌మెంట్ ట్రైనీస్ ప్రత్యక్ష (ఎక్స్ టర్నల్) నియామకాలకు రాతపరీక్షను నిర్వహిస్తున్నట్లు సంస్థ జీఎం బీఆర్.దీక్షితులు తెలిపారు. 10 కేటగిరిల్లో 272 పోస్టుల భర్తీకి చేపడుతున్న నియామకాలకు



అభ్యర్థులకు ఈనెల 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లో కంప్యూటర్ ఆధారితపరీక్ష (సీబీటీ) ఉంటుందన్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్లను సింగరేణి సంస్థ వెబ్‌సైట్లో పొందవచ్చన్నారు. అభ్యర్థుల రిజిస్టర్ మెయిల్ ఐడీ నుంచి హాల్‌టికెట్లను పొందడానికి లింకులను పంపించామన్నారు. పరీక్షాకేంద్రం, పరీక్ష తేదీ, సమయం తదితర వివరాలను పోస్టుల వారిగా హాల్‌టికెట్లలో పొందుపరిచినట్లు తెలిపారు.

– పరీక్షలు నిర్వహిస్తున్న పోస్టులు (ఎక్స్ టర్నల్) ః మేనేజ్‌మెంట్ ట్రైనీ ( మైనింగ్ ), మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎఫ్ అండ్ ఏ), మేనేజ్‌మెంట్ ట్రైనీ (పర్స నల్), మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఐఈ), మేనేజ్‌మెంట్ ట్రైనీ (హైడ్రో జియాలజిస్టు), మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్), సబ్ ఓవర్సీస్ ట్రైనీస్, జూనియర్ ఎస్టేట్స్ అధికారి, జూనియర్ ఫారెస్టు అధికారి, జనరల్ డ్యూటీ మెడికల్ అధికారి పోస్టులకు పరీక్షలను నిర్వహిస్తున్నారు.

## నైనీబ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృషి





**కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త:**
ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తికి కృషి చేసిన కేంద్ర బొగ్గుశాఖా మంత్రి కిషన్‌రెడ్డికి ఏబీకేఎంఎస్, బీఎంఎస్ నేత మాధవ్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెంలోని బీఎంఎస్ భవన్‌లో జరిగిన సమావేశంలో మంద రమాకాంత్, పవన్‌కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ... సింగరేణి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఒడిశా రాష్ట్రంలో 2015లోనే నైనీ బొగ్గు బ్లాక్ 455 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిక్షేపాలు ఉన్న గనిని కేటాయించింది. కానీ గత రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం కారణంగా ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తికి నోచుకోలేదని, ఈ విషయాన్ని బీఎంఎస్ నాయకులు కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్‌రెడ్డిదృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన వెంటనే స్పందించి ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడి అన్ని అనుమతులు తెప్పించి అడ్డంకులు తొలగించారని, ఇందుకు తగిన ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, ఊట్ల గణేష్, సంగం చందర్, నాగప్రసాద్, రాంసింగ్, వినయ్, సుందర్‌రావు, శివకుమార్, ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్యాంసుందర్, ఠాకూర్, రాజమొగిలి, వీఎన్ మూర్తి, ఉదయ్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏడో తరగతి విద్యార్థి మృతి

**చుంచుపల్లి, జూలై 6 - ప్రభాతవార్త:**



మండలంలోని నందాతండా పంచాయతీ పరిధిలోని శ్రీచైతన్య పాఠశాలలో విషాదం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని సర్వారం పంచాయతీ గోపాతండాకు చెందిన తేజావత్ హరికృష్ణ (12) శ్రీచైతన్య పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం పాఠశాల ఆవరణలో స్పృహ కోల్పోయి పడిపోవడం జరిగిందని సిబ్బంది తెలిపారు. వెంటనే పాఠశాల యాజమాన్యం హుటాహుటిన హరికృష్ణని కొత్తగూడెం మాతాశిశు ఆస్పత్రికి తీసుకొని వెళ్లగా అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. గుండెపోటుతో బాలుడు మరణించడం జరిగిందని, గతంలో రెండు సార్లు గుండెకి సంబంధించిన శస్త్ర చికిత్స కూడా చేయడం జరిగిందని వైద్యులు అదే విధంగా పాఠశాల సిబ్బంది తెలిపారు. బాలుడి మరణంతో ఒక్కసారిగా ఆ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం వర్థంతి



**పాల్వంచ, జూలై 6 - ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని నిర్వహించారు. పాల్వంచలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో చావా వీరయ్య చౌదరి, చారి, కట్ట సోమయ్య, గద్దల రమేష్, బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, గొడ్ల మోహన్‌రావు, దండోరా శ్రీనివాస్, మధు, గణేష్ సాంబయ్య, కోటి పాల్గొన్నారు.

## బాబుజ్జీవన్‌రాం వర్ధంతి



**పాల్వంచ టౌన్, జూలై 6 - ప్రభాతవార్త:**
పాల్వంచలో బాబుజగ్జీవన్‌రాం వర్ధంతిని నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రాం వారసుల ఐక్యవేదిక వ్యవస్థాపకులు వానపాకుల రాంబాబు ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగపురి శ్రీరను, బుడగం నాగేశ్వరరావు, కోండ్రు విజయ్, దామెర ఉపేందర్‌రావు, గూడెల్లి కృష్ణ, సంగపంగ దుర్గారావు, దామెర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రాం



**పాల్వంచ, జూలై 6 - ప్రభాతవార్త:**
దేశంలో సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రాం అని డీసీఎంఎస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్‌కు నూతనంగా డైరెక్టర్‌గా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు కొనియాడారు. దేశ మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ కేంద్ర మంత్రి బాబుజగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా జగ్జీవన్‌రాం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండోరా శ్రీను, కాల్వ భాస్కర్‌రావు, కొత్తపల్లి సోమయ్య, కాల్వ ప్రకాష్‌రావు, గొడ్ల మోహన్‌రావు, దాసరి యాకయ్య, కొత్తపల్లి శ్రీను, మోదుగు జోగారావు, కటుకూరి వెంకటేశ్వర్లు, కట్టి శ్రీను, బరపటి వాసుదేవరావు, ఎడవల్లి కృష్ణ, కొండం వెంకన్న, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారీ, బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, సాదం రామకృష్ణ, చాంద్‌పాషా, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సూర్యకిరణ్, దేవా, బానోత్ బాలాజీ, మస్నా శ్రీను, వాసుమళ్ల సుందర్‌రావు, శనగ రాంచందర్‌లు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ట్రాఫిక్ చక్రబంధంలో రాయపట్నం రోడ్డు

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు

(మధిరరూరల్-ప్రభాతవార్త):

నియోజకవర్గ కేంద్రమైన మధిరలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా మధిర పట్టణం మాత్రం విస్తరణ జరగడం లేదు. రోజురోజుకి జనాభా పెరుగుతున్న దానికి తగ్గట్టు మౌళిక వసతుల ఏర్పాటు కావడం లేదు. అనేక సంవత్సరాలుగా మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఉన్న రాయపట్నం రోడ్డు ఇరుకుగా ఉంది. రాయపట్నం సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రజలు, వాహనాలు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. రహదారి ఇరుకుగా ఉండటంతోపాటు రహదారికి ఇరువైపులా దుకాణాలు ఉన్నాయి. దుకాణాల వద్దకు వివిధరకాల నరుకులు కొనుగోలు చేసేందుకు ప్రజలు ద్విచక్రవాహనాలు, కార్లలో వస్తుంటారు. వాహనాలు నిలిపేందుకు స్థలం లేకపోవడంతో షాపుల్లో పని అయ్యేంతవరకు రహదారిపైనే వాహనాలు నిలపాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ఎదురెదురుగా వాహనాలు వెళ్లేందుకు సరిపడా



రహదారి లేకపోవడంతో ప్రజలు రాకపోకలు కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి వాహనదారులకు, ప్రజలకు మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. ఈ రహదారిని అంబేద్కర్ సెంటర్ నుంచి శివాలయం మీదుగా వైరా నదిపై బ్రిడ్జి నిర్మించి మడుపల్లి వరకు వెడల్పు చేస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇటీవల నిధులు మంజూరు చేశారు. ఈ పనులు పూర్తయితే మధిర పట్టణంలో ట్రాఫిక్ ప్రధాన సమస్య తొలగిపోతుంది. అంతేకాకుండా మధిర పట్టణ విస్తరణ కొనసాగుతుంది. ఈ రహదారిని వెడల్పు చేయడం వల్ల కొంతమందికి మాత్రమే నష్టం జరుగుతుంది. రహదారి విస్తరణ తర్వాత రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలకు భారీ డిమాండ్ వచ్చి ఆస్తులు విలువ పెరిగిపోతుంది. మధిర మునిసిపాలిటీలో మేజర్ పంచాయతీగా ఉన్న మడుపల్లి అభివృద్ధి సాధించడంతోపాటు శివాలయం వద్ద బ్రిడ్జిపై ట్రాఫిక్ తగ్గుతుంది. ఏపీలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు తిరుపతమ్మతల్లి పుణ్యక్షేత్రానికి వెళ్లేందుకు ఈ రహదారి ఉపయోగపడుతుంది. మధిర అభివృద్ధికి బాటలు వేసేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో అన్ని రాజకీయ పార్టీ నేతలు చేతులు కలిపి మధిర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి

మధిరరూరల్, జూలై 6, (ప్రభాతవార్త):

భారత తొలి ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం బిక్షమెత్తకండి-పోరాడి సాధించుకోండి



అన్న నినాదాన్ని ఈ సమాజానికి అందించిన గొప్ప పోరాటయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. భారతదేశానికి ఉప ప్రధానిగా దళిత బహుజనుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రంగా హన్మంతరావు, నాయకులు దారా బాలరాజు, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్.జహంగీర్, కర్నాటి రామారావు, ముప్పా వెంకయ్యబాబు, బాలూనాయక్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, పల్లపోతు ప్రసాదరావు, సిద్దంశెట్టి సందీప్, జింకల కోటేశ్వరరావు, పుల్లూరి బాబు, దూదేకుల జానీ, తుమ్మల శ్రీనివాసరావు, షేక్.షన్ను పాల్గొన్నారు.

## మధిర రూరల్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ



మధిరరూరల్, జూలై 6, (ప్రభాతవార్త):

మధిరరూరల్ పోలీస్ స్టేషన్‌ను ఖమ్మం అడిషనల్ డీసీపీ ప్రసాదరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలపై పోలీసులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శాంతిభద్రతల దృష్ట్యా పూర్తిస్థాయిలో పోలీసులు పనిచేయాలని, పోలీసుల పాత్ర చాలా ముఖ్యమైందన్నారు. అనంతరం పలు వివరాలను ఎస్ఐ లక్ష్మీభార్గవిని అడిగి తెలుసుకున్నారు.

## పాలస్తీనాపై సంఘీభావ ర్యాలీ




మధిరరూరల్, జూలై 6, (ప్రభాతవార్త):

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణను, మారణహోమాన్ని ఖండించాలని, స్వతంత్ర పాలస్తీనా హక్కుకు మద్దతు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో శనివారం మధిరలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ కార్యదర్శి కె.అర్జున్‌రావు మాట్లాడుతూ 1948నుంచి నేడు తీవ్ర స్థాయిలో ఇజ్రాయిల్ పాలకుల దురాక్రమణ హత్యాకాండలకు లోనవుతుందని, ఇజ్రాయిల్ చర్యలు భయంకరమైనవని గాజాపై యంత్రాంగాన్ని పంపుతున్నాడని విమర్శించారు.గాజా యొక్క బహుళ సంవత్సరాల పునర్నిర్మాణం కోసం యూఎన్ ప్రణాళికను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు సీవై.పుల్లయ్య, నాయకులు ఎన్‌వీ.రాకేష్, మందా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి



చింతకాని, జూలై 7, (ప్రభాతవార్త):

ప్రొద్దుటూరు రైతు బోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ శనివారం డిమాండ్ చేశారు. మండల పరిధిలో ప్రొద్దుటూరు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సీపీఎం పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ



ఇచ్చారు. అధికారులు, మండల స్థాయిలో స్పందించి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదని, ఇప్పటికైనా రైతు ప్రభాకర్ కుటుంబానికి ఆర్థికంగా సాయం చేయాలని, రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అందజేయాని తెలిపారు. ఘటనకు కారకులైన ప్రతి ఒక్కరిని చట్ట ప్రకారం శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీపీఎం మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, నాయకులు వత్సవాయి జానికిరాములు, చలపతిరావు, పులియజ్జ నారాయణ, తోములూరి సత్యం, మద్దిని కొప్పుల వీరయ్య, వేల్పుల నరేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య కేంద్రంలో ఇందిరా డైరీ పథకం



ఎర్రుపాలెం, జూలై 7, (ప్రభాతవార్త):

ఎర్రుపాలెం మండల పశు వైద్య కేంద్రంలో ఇందిరాడైరీ పథకం మండలంలో ప్రతీ గ్రామం నుండి పాడి పశువుల పంపిణీ కోసం రైతుల ఎంపిక , విధి విధానాలు గురించి మండల పశు వైద్య అధికారి డా॥ కె వంశీ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావే శంలో జేవీఓ పి కిరణ్, ఎల్ఎస్ఎ వెంకట నారాయణ, వివ మల్లేష్, పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, ఇందిరా క్రాంతిపథకం అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రావు వర్ధంతి వేడుకలు

ఎర్రుపాలెం జూలై 7, (ప్రభాతవార్త):

అణగారిణ వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త , స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణ్‌రావు, యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్‌గాంధీ, టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు కంచర్ల వెంకటనర్సయ్య, గూడేటి బాబురావు, మండల నాయకులు నంద్రు జనార్దన్, దేవరకొండ వెంకటరత్నం, మెట్టు క్రిష్ణ, దేవరకొండ అనిల్‌కుమార్, షేక్ బాజీ, తక్కెళ్ళపాటి వెంకటేశ్వర్లు, దేవరకొండ కొండ, దేవరకొండ సుధాకర్, షేక్ హుస్సేన్, మగాల కృష్ణ, మంగా రవీంద్రబాబు, మంగ వెంకటనారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య

మధిరరూరల్, జూలై 6, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో భార్యభర్తల మధ్య జరిగిన చిన్న వివాదం కారణంగా మనస్థాపానికి గురైన వ్యక్తి క్షణికావేశంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం అర్థరాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్‌రావు(45) భార్యతో గొడవపడి గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా భార్య ఈయన ఆవేశంలో ఇలాగే అంటూ ఉంటాడని అనుకొని పక్కగదిలో పని చేసుకుంటుంది. ఆదేశానికి గురైన లక్ష్మణ్‌రావు పక్క గదిలోకి వెళ్లి ఉరేసుకున్నాడు. ఎంతకు బయటికి రాకపోవడంతో తలుపు తెరిచి చూడగా ఉరేసుకొని ఉండడాన్ని గుర్తించి స్థానికుల సహాయంతో కిందికి దింపి హుటాహుటిన లక్ష్మణ్‌రావును మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలోనే లక్ష్మణ్‌రావు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మధిర టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

**భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలే నన్ను నడిపిస్తారు**

**ముగ్గురు మంత్రులు రాజ్యసభ సభ్యులు రేణుకతో కలిసి పనిచేస్తాం**

**రెండు రోజుల తర్వాత జిల్లా పర్యటన చేస్తాం**

**మీడియా సమావేశంలో ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి**



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విమానశ్రయంతో సహా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి చెప్పారు. పార్లమెంటు సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఖమ్మం వచ్చిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా తాను నియోజకవర్గ స్థాయిలో పర్యటన చేయాల్సి ఉండగా కొందరు అశ్వారావుపేట నుంచి మొదలు పెట్టాలని చెప్పారని అయితే తాను ముందుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులందరినీ కలుసుకున్న తర్వాతే పర్యటన ప్రారంభించాలని భావించానని పేర్కొన్నారు. రెండు రోజుల తర్వాత అశ్వరావుపేట నుంచి తన పర్యటన ప్రారంభమై అన్ని మండలాల్లోనూ పర్యటించి ఓటర్లను పార్టీ నేతలను కార్యకర్తలను కలుసుకొని ప్రజలందరికి కృతజ్ఞతలు చెప్పాల్సి ఉందని అన్నారు. ఆయా నియోజకవర్గాల్లో శాసనసభ్యులను కలుసుకొని వారితో మాట్లాడి అక్కడున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తాను ఖమ్మం జిల్లాకి కొత్తగా వచ్చానని రాజకీయాలకు కూడా కొత్త అయినందున ఏం చేయగలుగుతారని కొందరు వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డు స్థాయి మెజారిటీతో తనను గెలిపించిన ఖమ్మం జిల్లా ప్రజలందరికి పాదాభివందనం చేస్తునాన్ననని చెబుతూ, ఆప్రజలే తనను అన్ని విధాలుగా పనిచేసేలా తయారు చేస్తారని అన్నారు. తాను ఖమ్మంజిల్లాకు వస్తుండగానే రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తనకు ఫోన్ చేశారని, ఆమె వద్దకు వెళ్లి మాట్లాడానని కలిసి జిల్లాలో పెండింగ్‌లో ఉన్నటువంటి అన్ని పనులు పూర్తి చేద్దామని ఆమె చెప్పినట్లు పేర్కొన్నారు. ప్రధానమైనవి కొత్తగూడెంలో విమానశ్రయం ఏర్పాటు గురించి ఆ ఫైల్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తనకు చూపించారని దానిపై చర్చించినట్లు తెలిపారు. దానితోపాటు గిరిజన యూనివర్శిటీ, ఇతర విద్యాసంస్థలు తదితర అంశాలపై దృష్టి సారిస్తామన్నారు. అదే విధంగా జిల్లాకు కేంద్రంనుంచి రావాల్సిన కేంద్రియ విద్యాలయాలు, నవోదయ తదితర అంశాలతో పాటు పర్యాటక కేంద్రాలుగా గతంలో కొంతమేర తయారు చేసి పెండింగ్ పడి ఉన్నటువంటి వాటిని తిరిగి పూర్తిస్థాయి పర్యాటక కేంద్రాలుగా పాలేరుతో సహా,కిన్నెరసాని తదితర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఏ పనులు పెండింగ్ ఉన్నాయో అయా శాఖల అధికారులను కలుసుకొని జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాల్లో శాసనసభ్యులను కలుసుకొని తన ద్వారా పూర్తికావాల్సిన పనులు గురించి అధ్యయనం చేసి, ఆ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు సంబంధించి కూడా పార్టీ ఆదేశానుసారం సూచనలతో పార్లమెంట్‌లో బలంగా గళం వినిపిస్తామని రఘురామిరెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటు సమావేశంలో తాను ప్రధానంగా కొన్ని అంశాలపై మాట్లాడేందుకు నిర్ణయించుకున్నానని చెబుతూ, సింగరేణి గనుల వేలం విషయంలో ఆ గనులను ప్రైవేటుకు కాకండుడా సింగరేణికి కేటాయించాలని పట్టుబడతామన్నారు. ఇక పార్లమెంట్‌లో తమ నేత రాహుల్‌గాంధీ ఇటీవల మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ప్రధాన ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సహకారం అందిస్తామని ప్రధానికి వివరించారని చెప్పారు. అయితే హౌస్‌లో మాట్లాడేందుకు ప్రతిపక్షాలకు ఇండియా కూటమి నేతకు ఒకటి, లేదా రెండు నిమిషాలు మాత్రమే సమయం కేటాయిస్తున్నారని మాట్లాడేందుకు పూర్తిస్థాయి సమయం కేటాయించాలని ఆయన కోరినట్లు పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూర్తి సహకారంతో తాను పనిచేస్తానని ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ప్రధానంగా ఎన్నికల్లో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లోను 60వేల మెజారిటికి తగ్గకుండా ఓట్లు వేశారని ఖమ్మంలో 80వేల మెజారిటీ ఇచ్చారని వారందరికి ధన్యవాదాలు తెలియజేశారు. మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు దుర్గా ప్రసాద్, పిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు మిక్కిలినేని నరేంద్ర, నాయకులు రాయల నాగేశ్వరరావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తదితరులు ప్రసంగించారు. రామసహాయం రఘురామిరెడ్డి కుటుంబం యొక్క రాజకీయ నేపథ్యాన్ని విశేషాన్ని ఆయా నాయకులు వివరించారు. ఈసమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు సౌజన్య, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, నాయకులు బాలగంగాధర్ తిలక్, మైనారిటి సెల్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కార్యాలయానికి రాగానే నాయకులందరితో కలిసి ఎంపీ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ఆ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపండి

## -డిప్యూటీ సీఎం భట్టిని కోరిన విలీన ప్రాంత ప్రజాప్రతినిధులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఆంధ్రలో కలిసిన భద్రాచలం సరిహద్దు గ్రామాలైన ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నంలను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు శనివారం హైదరాబాద్‌లోని భట్టి నివాసమైన జ్యోతిరావుఫూలే ప్రజాభవన్‌లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గత పదేండ్లుగా వారు పడుతున్న బాధలను డిప్యూటీ సీఎంకు వివరించారు. అదేవిధంగా పొదెం వీరయ్య ఆ ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపడం వలన కలిగే ప్రయోజనాల గురించి డిప్యూటీ సీఎంకు వివరించారు. సానూకులంగా స్పందించిన భట్టి విక్రమార్క ఆ గ్రామపంచాయతీలపై తప్పకుండా ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో రేవంత్‌రెడ్డి ప్రస్తావిస్తారని, సానుకూల స్పందన రానుందని వెల్లడించారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో ఎటపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నక్కా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొంది బాలయ్య, ఎటపాక జడ్పీటీసీ ఉబ్బా సుశ్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, గుండాల సర్పంచ్ సీతాలక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్ కే.ఆదినారాయణ, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పిచ్చుకలపాడు సర్పంచ్ బాధావత్ రాంబాబు, కన్నాయిగూడెం సర్పంచ్ నాగమణి, విలీన ప్రాంతంలోని వివిధ పార్టీల నాయకులు బానోత్ రాముడు, బానోత్ అర్జినాయక్, మాలోత్ శంకర్, బానోత్ మంగీలాల్, వీరబాబు, జల్లారపు రవిచంద్ర,వీరబాబు, కాక వెంకటేష్, పెనుబల్లి కోటేష్, తదితరులు ఉన్నారు.



**రూ.కోట్లాది సొంత నిధులతో అభివృద్ధి పనులు**

**రూ. 10 లక్షలతో బేతుపల్లి చెరువులో నిర్మించిన బతుకమ్మ ఘాట్**

**దాసరి వంశం సేవలను ప్రసంశించిన ఎమ్మెల్యే రాఘమయి**

# జన్మభూమి రుణం తీర్చుకుంటున్న "మధుబాబు"

**సత్తుపల్లి, జూలై 06, ప్రభాతవార్త:**

జన్మనిచ్చిన పురిటి గడ్డ రుణం తీర్చుకునే వ్యక్తులు బహు తక్కువుగా ఉంటారని, అలాంటి వ్యక్తుల్లో స్వర్గీయ దాసరి వీరా రెడ్డి మనుమడు, మండల వైస్ ఎంపిపి దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) తనయుడు మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధు మోహన్ రెడ్డి (మధు బాబు) నేటి తరంలో ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు కొనియాడారు. నేటి సమాజంలో కోట్లాది రూపాయలు సంపాదించినా ఖర్చు చేయడానికి ఎవరూ ముందుకు రారని,కానీ దాసరి మధు మోహన్‌రెడ్డి తాను సంపాదంచిన దానిలో జన్మనిచ్చిన గడ్డమీద ప్రజలకు అవసరమైన పనులు పార్టీలకు అతీయుతంగా చేస్తూ గంగారం మరియు పరిసర గ్రామాల ప్రజల మన్ననలను పొందుతున్నారని, దాసరి వంశం సేవలను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు ప్రశంసించారు బేతుపల్లి పెద్ద చెరవులో సొంత నిధులు రూ. 10 అంచనా వ్యయంతో నిర్మించిన బతుమక్మ ఘాట్‌లను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ శనివారం ప్రారంభించారు. ఈ ఘాట్‌ల వల్ల చెరువులోకి గణేష్ నిమజ్జనాలు, బతుకమ్మల నిమజ్జనాలే కాకుండా చెరువుల్లో దిగి నీరు తీసుకెళ్లడానికి ఈ ఘాట్ చాలా ఉపయోగ పడుతుందని తద్వారా ఈ విధమైన ప్రమాదాలు ఈ చెరువులో జరగవని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గంగారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లచే మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థినీ , విద్యార్థులకు ఒకొక్కరికీ ఏడు పాఠ్య పుస్తకాల చొప్పున



గంగారం , పరిసర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 800 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్వర్గీయ దాసరి వీరా రెడ్డి జ్ఞాపకార్థం వైస్ ఎంపిపి దాసరి వెంకటరామిరెడ్డి తనయుడు దాసరి మధు మోహన్‌రెడ్డిలు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం హెడ్ మాస్టర్ జయరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ వన మహోత్సవ కార్యక్రమానికి ప్రతిఒక్కరు మొక్కలు నాటి విజయవంతం చేయాలని, మొక్కలు కాలుష్యాన్ని నివారించడమే కాకుండా ప్రతి మొక్కలో ఔషద గుణాలుంటాయని ఆమె అన్నారు. గంగారం పరిసర గ్రామాల్లో దాసరి మధు మోహన్‌రెడ్డి వంశం సొంత ఖర్చులతో ప్రజలకు అభివృద్ధి పనులు చేస్తుండటాన్ని దాసరి వంశం చేసే సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు ప్రశంసించారు. అనంతరం దాసరి మధు మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలను చిన్న చూపు చూడవద్దని, మంచి అనుభవజ్ఞులైన టీచర్లు ఉన్నారని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థి మంచిగా చదివి పాఠశాల



మరియు గ్రామం, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా మట్టా దయానంద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం కోటి 80 లక్షలు మంజూరు చేయించి నియోజకవర్గంలోని హాస్టల్స్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కోట్లాది రూపాయలు సొంత నిధులతో ప్రజలకు అభివృద్ధి పనులు చేస్తున్న మధు మోహన్ రెడ్డి లాంటి వ్యక్తులు గ్రామానికి ఒకరు ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే . రాఘమయి అన్నారు. నీటిపారుదశాఖ ఇఇ శ్రీనివాసరెడ్డి, డిఈఈలు మరియన్న, వెంకటేశ్వరరావు, ఎంపిడివో సీహెచ్ నాగేశ్వరావు , బెటాలియన్ కమాండెంట్ వెంకట రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, ఆ పార్టీ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, వినుకొండ కృష్ణ, ఆ పార్టీ నాయకులు కోలగట్ల చెన్నకేశ్వరరావు, కావేటి అప్పారావు, అధికారులు, అ నధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమ్మెకు సంఘీభావం తెలిపిన యడ్లపల్లి

ఖమ్మం లీగల్, జులై 6, ప్రభాతవార్త: మూడు న్యాయ చట్టాలకు వ్యతిరేకంగా ఖమ్మంజిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ముందు గత నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,కమిటి సభ్యులతో కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ ఈ దేశంలో ఉన్న స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తన గుప్పిట పెట్టి భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను నీరుగార్చుతున్నారు.ఇండియన్ పీనల్ కోడ్ పేరు



మారుస్తూ భారతీయ న్యాయ సంహిత పేరు మార్చి ఇదిదో దేశ ప్రజలకు కొత్తగా న్యాయం చేస్తున్నట్లు బిజెపి నాయకులు వ్యవహరించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఈ చట్టాలతో బాధితులకు న్యాయం జరిగే పరిస్థితి మరింత జటిలం కానుందన్నారు. దేశ వ్యాప్తంగా న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని అందులో భాగంగా జిల్లా యువజన కాంగ్రెస్ పక్షాన న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలుపుతూ వారి పోరాటంకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బోడెపూడి రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌదరి, ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్‌కిరణ్, అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ యండి.నవాజ్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## కెచ్చల రంగయ్య గోకినేపల్లి వెంకటేశ్వరరావులను విడుదల చేయాలి

కార్పొరేషన్, జులై 6, ప్రభాతవార్త: సిపిఐఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటి పిలుపుమేరకు గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడి జాతి నిర్మూలనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నిరసనలో భాగంగా శనివారం హైద్రాబాద్‌లో రాజ్‌భవన్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేయటానికి వెళ్లిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెచ్చల రంగయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావు మరికొంత మంది కార్యకర్తలను అరెస్ట్ చేసి హైద్రాబాద్‌లో వేర్వేరు పోలీస్ స్టేషన్లలో ఉంచారన్నారు. అక్రమంగా నిర్బంధించి నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో నిర్బందించారని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, సివై పుల్లయ్య, గుర్రం అచ్చయ్య, జి.రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వారిని వెంటనే విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, సివై పుల్లయ్య, జి.రామయ్య, గుర్రం అచ్చయ్య డిమాండ్ చేశారు. ఒక వైపు ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యతనిస్తామని చెప్పి మరోవైపు అరెస్టులు చేయడం తగదన్నారు.

## విద్యలో కస్తూర్బాగాంధీ బాలికలు రాణించాలి

రఘునాథపాలెం, జులై 6, ప్రభాతవార్త:



జిల్లాలో కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో చదువుకుంటున్న బాలికలు క్రమశిక్షణ కలిగి మంచి పేరు ప్రతిష్టల్తో రాణించాలని పరిశీ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య సూచించారు. శనివారం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అవినేని శేషయ్య, వి.విజయ కుమార్ సంయుక్తంగా పాఠశాలకు డెస్క్‌టాప్ కంప్యూటర్‌ను వితరణ కింద అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ అభ్యర్థన మేరకు విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జ్యోతి సమక్షంలో బహూకరించారు. ఈ కార్యక్రమంలో అవినేని పుష్పవతి, లింగా సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయురాలు, వసంత, రత్నశ్రీ, లావణ్య, సునీతరెడ్డి, రమాదేవి, స్వరూపరాణి పాల్గొన్నారు.

# 1నుండి 10వరకు పిల్లలకు బస్సు సౌకర్యం కల్పించాలి



మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య డిమాండ్

కార్పొరేషన్, జులై 6, ప్రభాతవార్త: బెస్ట్ అవెలబుల్ స్కూల్‌లో 1వ తరగతి నుండి 10వ తరగతి పిల్లలకు బస్సు సౌకర్యం కల్పించాలని మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెస్ట్ అవెలబుల్ స్కూల్‌లో తగిన సౌకర్యాలు కల్పించలేదని తదుపరి స్కూల్‌కు సంబంధించిన బస్సులో అవకాశం ఇవ్వట్లేదని ఖమ్మం ఎస్సీ కార్పొరేషన్ డిడి కస్తల సత్యనారాయణను కలిసి ఇట్టి సమస్యపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరివీరబాబు, ఖమ్మం పట్టణ ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, 52వ డివిజన్ ఉపాధ్యక్షుడు కొట్టె నరేందర్, పిరంగి నరసింహారావు, పిరంగి శ్రీను, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట ప్రణాళికతోనే విజయం

ఖమ్మం,విద్యావిభాగం, జులై 6, ప్రభాతవార్త: నిర్దిష్ట ప్రణాళికతోనే విజయం సాధించగలమని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. యస్‌బిఐటి కళాశాలలో శనివారం నిర్వహించిన విటియస్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణ నియామకాల్లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు ఒక ప్రణాళికబద్ధమైన లక్ష్యాన్ని కలిగి ఉండాలని తద్వారా విజయం సులభతరం అవుతుందని వారు తెలిపారు. ఇంటర్నిష్, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను వారు అభినందించి వారికి దిశనిర్దేశ్యం చేశారు. ఐటి సర్వీసెస్ ఐటి ప్రొవైడర్ కంపెనీ అయిన విటియస్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగానికి జరిగిన ప్రాంగణ నియామకాలలో 215 మంది విద్యార్థులు పాల్గొనగా 57 మంది మౌఖిక



పరీక్షకు అర్హత సాధించారు. గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ రౌండ్స్‌లో ఎంపికలు నిర్వహించగా వీరిలో 10మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విటియస్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ జి.రంజిత్‌కుమార్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ ఆర్.కీర్తన, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్‌బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా.యన్. శ్రీనివాస రావు, టిపిఓయన్.కవిత, కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా వన మహోత్సవ వేడుకలు

ఖమ్మం,విద్యావిభాగం, జులై 6, ప్రభాతవార్త:



స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో వన మహోత్సవ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో విద్యార్థులు వన మహోత్సవంలో పాల్గొని డ్రాయింగ్‌లను గీసి, అనేక మొక్కలను నాటి తమ సామాజికస్పృహను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జులై నెలలో మొదటి వారంలో ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వనమహోత్సవ పండుగను నిర్వహించుకుంటున్నారంటూ సామాజిక బాధ్యతతో భావితరాల రక్షణ కొరకు ఆరోగ్యకరమైన జీవితాలను కలిగి ఉండడానికి మనమందరం చెట్లను నాటి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలని తెలియజేశారు. చెట్లే మనిషికి ప్రాణాధారం అని అది లేని చోట మానవ మనుగడ కష్టతరమని పెరుగుతున్న వాతావరణ కాలుష్యం తగ్గించడం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటాలని, విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు మొక్కలునాటి వాటి పెరుగుదలకు కృషి చేయాలని ఈ రోజు వాటిని రక్షిస్తే రేపటి రోజు అవి మనల్ని రక్షిస్తాయని తెలియజేశారు. ఇలాంటి వనమహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని డ్రాయింగ్‌లతో వనమహోత్సవ పండుగ పట్ల సామాజిక స్పృహ కలిగించిన విద్యార్థులను అభినందనలు తెలియజేసి మొక్కలను నాటి విద్యార్థులలో స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్

ఖమ్మం విద్యావిభాగం, జులై 6, ప్రభాతవార్త:



పర్యావరణంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక మమత ఆసుపత్రి రోడ్ నందు గల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం పర్యావరణంపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలను నాటారు. అనంతరం విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకున్నప్పుడు వాటి ద్వారా వచ్చే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మొక్కల పెంపకం కార్యక్రమం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు. కాలుష్య నివారణ రహిత యంత్రాలను వినియోగించాలని ఆయన సూచించారు. ధ్వని కాలుష్యం, వాహన కాలుష్యం తగ్గించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రధాని నరేంద్రమోది చేపట్టిన స్వచ్ఛభారత్‌ను తమ విద్యాసంస్థల్లో అనుసరిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డిజియం చేతన్ మాధుర్, కో ఆర్డినేటర్ క్రిష్టారావు, ప్రిన్సిపాల్ టిఎల్ఎన్‌శర్మ, నాగ ప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డీన్స్, కెవిఆర్, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మినరసింహా, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# పచ్చనిచెట్లు ఆరోగ్యానికి శ్రీరామరక్ష

**- ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో సీసీరోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 6 :*

పచ్చనిచెట్లు ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని, ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ఆవరణలో రూ.22లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించి అక్కడే వనమహోత్స వంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పచ్చనిచెట్లు ఉంటేనే పంటలు పండుతాయని, పరిసరాలు అందంగా ఉంటాయని, అడవులు పెరిగితే పుష్కలంగా



వర్షాలు కురుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటి పెరిగేవరకు వాటిని సంరక్షించాలని అన్నారు. పినపాక నియోజకవర్గంలో అన్నిగ్రామాల్లో అంతర్గతరోడ్లను అభివృద్ధి చేస్తానని, ఇప్పటికే కొత్తరోడ్లకు ప్రతిపాదనలు తయారుచేయడం జరుగుతుందన్నారు. కొత్త ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపి అవసరమైన నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను ప్రారంభిస్తానని అన్నారు. ఏజెన్సీలోని ప్రతి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌డీఈ సైదులురెడ్డి, తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎండీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్‌రావు, ఏఈ రామారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్, వైస్‌ఎంపీపీ కేవీరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, కూరపాటి సౌజన్య, జి.కోటేశ్వరరావు, కూచిపూడి బాబు, గండ్ల సురేష్, బట్టెం సురేష్, మానస, ఆదిలక్ష్మి, స్వేతన్, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నేత అయోధ్యను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 6 :*



ఇటీవల అస్వస్థతకు గురై భద్రాచలం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్యాచారిని శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. అక్కడ ఉన్న డాక్టర్లతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసి మెరుగైన వైద్యసేవలు అందజేయాలని కోరినట్లు తెలిపారు. ఆయనతోపాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో విద్యుత్‌లైట్లు వెంటనే ఏర్పాటుచేయాలి

**- మున్సిపల్ కమిషనర్‌కు సీపీఐ నాయకుల వినతి**

*మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 6 :*



మణుగూరు మున్సిపాలిటీలోని గ్రామాల్లో విద్యుత్‌లైట్లు వెంటనే ఏర్పాటుచేయాలని, పారిశుధ్యం పనులు చేపట్టాలని కోరుతూ సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్కే.నాయుడు, సర్వర్, సీతారాములు, రాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వోల్వో డంప్‌ట్రక్ ఆపరేటర్ శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 6 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పరిసర గ్రామాల, ప్రాజెక్టు ప్రభావిత పునరావాస కుటుంబాల యువతకు, సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలకు ఆఫ్టోడింగ్ ఏజెన్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేందుకు వోల్వో డంప్‌ట్రక్ ఆపరేటర్ శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేకంగా ఓసీలో డంపర్ ఆపరేటర్లుగా ట్రైనింగ్ ఇచ్చేందుకు శిక్షణా తరగతులు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ శిక్షణను ఒక త్రైమాసికంలో 50మంది అభ్యర్థులతో ఒక బ్యాచ్‌గా ప్రాథమిక శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. ఈ నెల 10తేదీలోపు ఆసక్తిగల అభ్యర్థులు తమ ధరఖాస్తులను మణుగూరు ఏరియా పైలెట్‌కాలనీ ఎంవీటీసీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ శిక్షణ ఈ నెల 15 నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

*మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 6 :*



మణుగూరు వాసవీక్లబ్, వాసవీవనితా వైభవం ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారి సంకా శ్రీనివాసరావు కుమారుడు సంకా నాగరాజు పుట్టినరోజు సందర్భంగా శనివారం నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంకా కోటేశ్వరి, బండారు నర్సింహరావు, బొగ్గవరపు అంజలి, శ్యామ్, శేషుబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో స్క్రీనింగ్ క్యాంప్

*మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 6 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కాంట్రాక్టు కార్మికుల కోసం శనివారం స్క్రీనింగ్ క్యాంప్ ప్రారంభించారు. ఈ క్యాంపును ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌లు సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యపరిరక్షణను దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ యాజమాన్యం స్క్రీనింగ్ క్యాంప్‌లు ఏర్పాటుచేసిందన్నారు. అత్యాధునిక వైద్యపద్ధతుల్లో వారంరోజుల పాటు కాంట్రాక్టు కార్మికులకు హైట్, వెయిట్, బీపీ, పల్స్‌రేటు, జీఆర్‌బీఎస్, ఈసీజీ, క్రానిక్ డిసీజ్ హిస్టరీ తదితర గుండె సంబంధిత వ్యాధుల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. వయస్సుతో సంబంధంలేకుండా ఎంతో మంది గుండెపోటుతో ఆకస్మికంగా చనిపోతున్నారన్నారు. దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలలో భాగంగా వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జీవనశైలితో పాటు పౌష్టికాహార అలవాట్లపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఏరియాలో 3వేల మందికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైసీఎంవో మేరీకుమారి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేషగిరిరావు, సింగరేణి వైద్యులు సురేష్, రవికుమార్, రమణ, ఏరియా ఈఈ డీవైఎస్ఎన్ ప్రవీణ్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

**- ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ వినతి**




*మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 6 :*

కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన సింగరేణి కోల్‌బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కోరుతూ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన ఆందోళన నిర్వహించారు. అనంతరం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏరియా బ్రాంచి నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ సంస్థగా వేలాదిమందికి ఉపాధికల్పిస్తుందని, లక్షలాదిమంది ప్రజలకు వెలుగును పంచుతుందన్నారు. సింగరేణి కోల్‌బ్లాకులను కేంద్రప్రభుత్వం వేలంవేస్తుందని, అందరూ ఐక్యంగా అడ్డుకోవాలన్నారు. సింగరేణి ఉద్యోగుల, తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షను గమనించి కొత్తగనులను తక్షణమే ప్రారంభించాలన్నారు. కొత్త బొగ్గుగనులను సింగరేణి ఆధ్వర్యంలో ప్రారంభించడం కోసం సమ్మెతో పాటు ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు, మునిగెల రమేష్‌బాబు, పవన్‌కుమార్, ఇజ్రాయిల్, రామాచారి, నాగేశ్వరరావు, మస్తాన్, ఏడుకొండలు, ముఖేష్, వినయ్‌కుమార్, రమేష్‌బాబు, శ్రీనివాస్, రేవన్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ బ్లాకుల వేలం ఆపాలి

**- మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ నిరాహారదీక్షలు**

*మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 6 :*

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సిరేణి ప్రభుత్వరంగ సంస్థకు చెందిన కోల్‌బ్లాకుల వేలాన్ని ఆపాలని, తక్షణమే వేలాన్ని రద్దుచేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శనివారం మణుగూరు ఏరియాలో నిరాహారదీక్ష నిర్వహించారు. అనంతరం ఏరియా బ్రాంచి సెక్రెటరీ రాంగోపాల్ మాట్లాడుతూ.. సింగరేణి కోల్‌బ్లాకులను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనగా రిలే నిరాహారదీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 12వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగానే ఏరియా జీఎం ఆఫీసు ముందు దీక్ష చేపట్టామన్నారు. సింగరేణి బొగ్గు బ్లాకుల వేలాన్ని తక్షణమే రద్దుచేసి ఎటువంటి ఆంక్షలు లేకుండా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు రామనర్సయ్య, ఈశ్వరరావు, పుల్లారావు, నాగరాజు, శ్రీనివాసరావు, సుబానీ, రాజశేఖర్, రవికుమార్, శివ, ఇమాముద్దీన్, విజయ్, రమేష్, శ్రీనివాస్, సతీష్, ఏడుకొండలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో మైనర్ పిల్లలు

## - విషయం తెలుసుకొని దండించిన తల్లిదండ్రులు





*చంద్రుగొండ, జూలై 6 - ప్రభాతవార్త:*

మండలంలోని తుంగారం గ్రామంలో గంజాయి మత్తులో మైనర్ పిల్లలు తూగుతున్నారు. పంచాయతీలోని వెంగళరావు కాలనీలో ఓ ఇంట్లో కొంతమంది పిల్లలు



శనివారం గంజాయి తీసుకుంటున్నారు. పక్కా సమాచారం తెలియడంతో ఆ పిల్లల తల్లిదండ్రులు ముకుమ్మడిగా ఆ ఇంటిని చుట్టుముట్టారు. తల్లిదండ్రులు రావడంతో కొంత గంజాయి అక్కడే వదిలిపెట్టి ఒక్కసారిగా యువకులు, పిల్లలు ఆ ప్రాంతం నుంచి పరారయ్యే ప్రయతననం చేశారు. ఈ క్రమంలో వారిని పట్టుకొని దేహాశుదినద చేశారు. గంజాయి మత్తులో ఉన్న ఓ యువకుడు గ్రామస్తులపై దాడికి దిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఉదయం జరిగిన ఈ సంఘటనతో ఆందోళన చెందిన పిల్లల తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై మాచినేని రవి ఆధ్వర్యంలో పోలీసులు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. గంజాయి సరఫరా ఇతర అంశాలపై పోలీసులు తలోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి తీసుకుంటన్న వారిలో యువకులతో పాటు మైనర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఏడవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి సైతం గంజాయి మత్తు తీసుకోవడంతో పాటు కొత్తగూడెం నుంచి టీవీఎస్ వాహనంపై ప్రతీ రోజు గంజాయి తీసుకొస్తున్నట్లు తల్లిదండ్రుల వద్ద అంగీకరించడం గమనార్హం. ఈ ఉదంతంలో పోలీసులు రంగంలోకి దిగడంతో పరిణామాలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాల్సిందే.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇసుకను తరలిస్తే ఉద్యమాలు తప్పవు : మాజీ సర్పంచ్ సీతారాములు



*గుండాల, జూన్ 6 ప్రభాతవార్త :*

మండలంలో కిన్నెరసాని వాగునుండి ఇసుకను తరలిస్తే ఉద్యమాలు తప్పవని గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో కిన్నెరసాని, ఏడుమెళికల తదితర వాగులు ప్రవహిస్తాయని ఇసుక ర్యాంపుల పేరుతో ఒక పార్టీకి చెందిన కొందరు నాయకులు గుట్టుచప్పుడు కాకుండా పట్టాభూముల్లో అక్రమంగా ఇసుకను జెసిబిలుపెట్టి ట్రాక్టర్లతో డంపుచేసి ర్యాంపులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. మండలంలో ప్రజలు ఇళ్ళు కట్టుకోవడానికి ఒక్క ట్రాక్టర్ ఇసుకను అడ్డు కుంటున్న ఫారెస్ట్ అధికార్లకు వందల సంఖ్యలో ట్రాక్టర్లతో తోలకాలు చేస్తుంటే కనబడటంలేదా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతం నుండి ఇసుకను తరలిస్తే అడ్డుకుంటామని సంబంధిత అధికార్లపై జిల్లా ఉన్నతాధికార్లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈసం పాపారావు,తెల్లం భాస్కర్, బచ్చుల రామయ్య, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణ, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద విద్యార్థి చదువుకు బాసటగా నిలిచిన సీఐ రాజువర్మ

*చర్ల ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మారుమోల అటవీ గ్రామమైన కోరకట్ పాడుకు చెందిన నిరుపేద విద్యార్థి రవ్వా జోగ్నేష్ ఇటీవల అస్సాంలో ఇంజనీరింగ్ పూర్తి చేసి, ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే దృఢమైన సంకల్పంతో పోటీ పరీక్షలకు సిద్ధముతున్న విద్యార్థి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న చర్ల సిఐ ఏ.రాజు వర్మ మానవత్వంతో చలించిపోయి విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగం పొందడానికి కోచింగ్ నిమిత్తం తమ వంతు సహాయ సహాకారాలు అందించాలనే ఆలోచనతో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పేద, గిరిజన, దళిత, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుల్లో ఉన్నత స్థానంలో ఉండాలని నిరంతరం కోరుకునే సీఐ రాజు వర్మ పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చర్ల ఎస్ఐ ఆర్.నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూలై 10 కార్మికుల డిమాండ్స్ డే

### - కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికుల తిరుగుబాటు



*కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త:*

బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ఎన్‌డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 10వ తేదీన దేశ వ్యాప్తంగా కార్మికుల డిమాండ్స్ డే పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అధ్యక్షతన సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... చావు తప్పి కన్నులొట్టపోయిన విధంగా అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపైన దాడి చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలు వేగవంతం చేసిందని విమర్శించారు. జాతి సంపదను ప్రైవేట్ వ్యక్తులు కట్టబెట్టేందుకు బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియను ప్రారంభించిందని, దీనివల్ల బొగ్గు పరిశ్రమ, బొగ్గు ఆధారిత విద్యుత్, ఇతర ఉత్పత్తి రంగాలు మొత్తం దెబ్బతిని పోతాయని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలకు ముడిసరుకు సంబంధించిన ప్రకృతి వనరులు కేటాయించకుండా కేంద్రం ప్రభుత్వ రంగాన్ని బలహీనపరుస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పద్మ, నబి, సత్య, గద్దల శ్రీను, వీరన్న, రమేష్, కృష్ణ, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారము

*ఖమ్మం కల్చరల్, జులై 6, ప్రభాతవార్త:*

నగరంలో గట్టయ్యసెంటర్ ఎన్ఎస్‌పి రోడ్డు రోటరీ కమ్యూనిటి సెంటర్ నందు రోటరి క్లబ్ ఆఫ్ 2024-25 సంవత్సరపు నూతన కార్యవర్గం రోటరి క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన అధ్యక్షులుగా నల్లమోతు రవీంద్రనాథ్, కార్యదర్శిగా హరి శ్రీనివాస్, కోశాధికారిగా బొడ్డు సుధాకర్‌లచే మల్లాది వాసుదేవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పదవీ బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంకు వడ్లమాని రవి, వడ్లమాని రాజ్యలక్ష్మి, డిప్యూటి గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు, అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్‌రావులు హాజరయ్యారు. ముఖ్య అతిధి వడ్లమాని రవి మాట్లాడుతూ 3150 డిస్ట్రిక్‌లో ఖమ్మం రోటరి క్లబ్ ఎంతో ప్రతిష్టాత్మకమైందన్నారు. నేటి వరకు సుమారు లింబ్ సెంటర్ ద్వారా 12000 వేల కృతిమ కాళ్లు ఉచితంగా పేదలకు పంపిణీ చేసినందుకు రోటరి క్లబ్ ఆఫ్ ఖమ్మం వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

*ఖమ్మం కల్చరల్, జులై 6, ప్రభాతవార్త:*



ఖమ్మం నగరంలో నిర్వహించిన టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాలో నందు ఖమ్మం డిస్ట్రిక్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్ మనోజ్‌కుమార్ చౌదరి ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీ గాయత్రి రవి తనయుడు వద్దిరాజు సాయి నిఖిల్, సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ ఎస్.కోటేశ్వరరావు, తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, తెలంగాణస్టేట్ జనరల్ పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ జోసెఫ్ గౌడ్, మల్కాజ్‌గిరి ప్రెసిడెంట్ రమేష్‌బాబు, టిఎన్జీవోస్ యూనియన్ ప్రెసిడెంట్ అఫ్జల్ హుస్సెన్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి మాట్లాడారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులో యువతకు వ్యాయామం చాలా ప్రదానమైందని అన్నారు. వ్యాయామం చేయడం వల్ల శరీరం మనసు చాలా ఉత్సాహంగా తేలికగా ఉంటుంది. దీనివలన బాడి ఫిట్నెస్ ఉండి శరీరం ఒక ఆకృతిని కలిగి ఉంటుందన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారితో రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తామని వెల్లడించారు. వివిధ బరుకు కేటగిరిల్లో పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు ఉన్నాయన్నారు. మినిమం10 మరియు 15 డిస్టిక్ట్ నుంచి వచ్చారని, సుమారు 150 మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య కేసులో వీడుతున్న చిక్కుముడి

**ప్రభాకర్ మృత్స్య సంఘం మధ్యం వివాదం**

**విచారణలో నాయకుల ప్రోద్భలం ఉందా**

**సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో విచారణ కొలిక్కి**

**తాజాగా కొందరు జైల్లో మరికొందరు**

**అరెస్టుకు రంగం సిద్ధం..?**

*క్రైం ఖమ్మం, జులై 6, ప్రభాతవార్త:*

రైతు ఆత్మహత్య కేసులో ఒక్కొక్క చిక్కుముడి వీడుతుంది. కొంతకాలంగా మృతుడికి మృత్స్యసహాకార సంఘ సభ్యులకు మధ్య వివాదమే కారణమని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో కొందరి ప్రోత్బలం వలనే రైతు బలయాడని ప్రచారం జరుగుతుంది. పోలీసులు విచారణలో నాయకులు ఉందా లేదా అనే కోణంలో ఆధారాలు సేకరిస్తున్నారు. రైతు ఆత్మహత్య ఘటనలో ఇప్పటివరకు 8మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించడంలో జైల్లో ఊచలు లెక్కబెడుతున్నారు. తాజాగా మరికొందరిని విచారించి అరెస్ట్ చేయాల్సి ఉందని పోలీసులు సెలవిస్తున్నారు. ఖమ్మంజిల్లా చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో ఈనెల 1వ తేదిన బొజడ్ల ప్రభాకర్ కలెక్టరేట్ సమీపంలోని మామిడి తోటలో పురుగుల మందు తాగి నిండు జీవితాన్ని బలి తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై మృతుడు తండ్రి వీరభద్రయ్య తన తండ్రి ఆత్మహత్యకు కారకులైన వారిపై ఖమ్మంలోని ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి కేసును చేదించడంలో కీలకంగా వ్యవహారించారు. ప్రభాకర్ చనిపోతూ సీఎం రేవంత్‌రెడ్డి సార్ నాకు జరిగిన అన్యాయం మరొకరికి జరగరాదని తాను మృతి చెందిన తన కుటుంబానికి న్యాయం చేయాలని ప్రసార మాద్యమాల్లో చక్కర్లు కొట్టింది. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రైతు ఆత్మహత్య సంఘటనపై తక్షణమే విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి నివేదిక సమర్పించాలని ఆదేశంతో పోలీసులు తీగలాగడంతో డొంకంతా కదిలింది. ఇదిలా ఉండగా ఖానాపూర్ హావేలి సిఐ ఆర్ భానుప్రకాష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎనిమిది మందిని అరెస్ట్ చేస్తామని పేర్కొన్నారు. ఈ కేసులో మరికొందరిని విచారించి అరెస్ట్ చేయాల్సి ఉందని స్పష్టం చేశారు.

# వానకాలంలో తప్పని తిప్పలు...ప్రతి ఏటా తప్పని ముప్పు..

దమ్మపేట,ఏజెన్సీ, ,ప్రభాతవార్త ;

ప్రతి ఏటా వర్షాకాలంలో దమ్మపేట ప్రధాన రహదారికి, గాయత్రీనగర్ కు తప్పనిముప్పు.మోడల్ కాలనీ పైభాగంలో రెండు చిన్న కుంటలు కొద్దిపాటి వర్షానికి పొంగి పొర్లుతాయి.వీటికి అలుగు కాల్వలు సక్రమంగా లేకపోవటంతో వరద నీరు పంట పొలాల నుండి మోడల్ కాలనీ,గాయత్రీనగర్ ఇళ్ల మీదుగా ప్రధాన రహదారి పై పడుతుంది.భారీగా వచ్చే వరద నీరు రోడ్డు దాటి వెళ్ళేందుకు ప్రధాన రహదారి వద్ద సరైన కల్వర్టు లేకపోవటంతో ప్రధాన రహదారి వద్ద వరద నీరు పోటువేస్తుంది.దీనితో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పాడుతుంది.ఈ సమస్యతో రోజుల తరబడి షాదిఖాన,ప్రభుత్వ పశు వైద్యాశాలతో పాటు మోడల్ కాలనీ,గాయత్రీ





నగర్,రహదారికి అనుకుని ఉన్న వ్యాపార దుకాణాలు రోజుల తరబడి నీట మునుగుతున్నాయి.ఈ సమస్యతో కాలనీ వాసులు,వ్యాపార దుకాణాదార్లు రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నారు.వరదనీరు తగ్గిన తరువాత ఆ ప్రాంతమంత బురదతో నిండిపోతుంది.వానకాలం ప్రారంభం కావటంతో ఈ ప్రాంతం ముంపు తప్పదని ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి కొన సాగుతున్నా,ఆధికారులు పరిష్కరం దిశగా ఆలోచించటంలేదు.ఇక నైనా ముంపు సమస్యకు పరిష్కరం చూపాలని అటు అధికారులను,స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను మోడల్ కాలనీ,గాయత్రీ నగర వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా పేట వాసి



అశ్వారావుపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త:

ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా అశ్వారావుపేటకు చెందిన తాతా శ్రీనివాసరావు నియమింపబడ్డారు. శనివారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్ నియామకపు పత్రానిన తాతా శ్రీనివాసరావుకు అందజేశారు. అశ్వారావుపేటకు చెందిన తాతా శ్రీనివాసరావుకు జిల్లా పదవి లభించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజాప్ర తినిధులు, రాజకీయ నాయకులు తాతా శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెల చంద్రశేఖర్, అశ్వారావుపేట మండల అధ్యక్షుడు శీమకుర్తి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు లోక్‌నాథ్ గుప్త, దారా నగేష్, దారా శ్రీనివాస్, నాగేంద్రుల అనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని కలిసిన తుమ్మల యుగంధర్

దమ్మపేట, జూలై 6 ప్రభాతవార్త:



కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యునికేషన్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు లోక్ సభ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్‌ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి చాంబర్‌లో ఆయనను కలుసుకొని కొద్దిసేపు ముచ్చటించారు.

## స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నేడు గురుపూజోత్సవ కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త:

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అశ్వారావుపేట ఖండ ఆధ్వర్యంలో నేడు గురుపూజోత్సవ కార్యక్రమం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు నగర కార్యకారిణి ఓ ప్రకటనలో మాట్లాడుతూ దేశానికి అవసరమైన త్యాగము, సేవ, సమర్పణ అనే ఈ మూడు గుణాలను వికసింప చేసే సంకల్పముతో పరమ పవిత్ర భగవద్వజాన్ని రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ గురువుగా స్వీకరించినది. ఈ రోజున ఈ పవిత్ర భగవద్వజాన్ని అంతకరణ శుద్ధితో తను, మన, ధన సమర్పణ చేస్తామని కావున సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పేటలో జునోసిస్‌డే కార్యక్రమం



**పెంపుడు జీవాలకు టీకాలు**

అశ్వారావుపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త:

అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జునోసిస్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కుక్కలకు రేబిస్ టీకాలు ఉచితంగా వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న వాతావరణం నేపథ్యంలో పెంపుడు జంతువుల విషయంలో ఎటువంటి అనుమానాలు వచ్చినా స్థానిక పశువైద్యశాలకు తరలించి సకాలంలో వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డి దుర్గారావు, జూపల్లి బ్రహ్మారావు, యుఎస్ ప్రకాషరావు, లక్కినేని నరేంద్ర, సిబ్బంది భవాని, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి



దమ్మపేట, జూలై 6 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో శనివారం జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు ముసలయ్య, గొట్టిపోల్ల శ్రీనివాస్, విశ్వేశ్వరరావు, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల లేఖ

దమ్మపేట, జూలై 6 ప్రభాతవార్త:

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదివారం సాయంత్రం భేటీ కానున్న నేపథ్యంలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. తిరుమల దర్శనంకు వెళ్ళే భక్తుల సౌకర్యార్ధం తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఈ భేటీలో కోరాలని లేఖలో పేర్కొన్నారు. కోట్లాది మంది భక్తులు పూజించే తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్ళే భక్తులకు వసతి, దర్శనం కోసం తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను టిడిపి అధికారులు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎపి ముఖ్యమంత్రి నాయుడికి విజ్ఞప్తి చేయాలని కోరారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఘనంగా 102వ అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవం



దమ్మపేట రూరల్ ,జూలై 06 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఉన్న కోపరేటివ్ సొసైటీ కార్యాలయంలో చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఆధ్వర్యంలో ఘనంగా 102 వ అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా కోపరేటివ్ డైరెక్టర్లతో కలిగి కోపరేటివ్ జెండాను చైర్మన్ ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ ఎర్రప్ప తో కలిసి సొసైటీ ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం చైర్మన్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులు, విత్తనాలు సకాలంలో రైతులకు అందుబాటులోకి రానున్నాయన్నారు. అదే విదంగా నూతనంగా ఏర్పాటు చేయబోతున్న మూడు రైతువిక్రయ కేంద్రాలను కూడా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట సాగుబడికి అవసరమైన సబ్సిడీ రుణాలు త్వరలోనే విడుదల కాబోతున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ పాస్‌బుక్ ల ద్వారా నమోదైన వివరాలను బట్టి సబ్సిడీ రుణాలు పొందే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ లు చిన్నశెట్టి సత్యనారాయణ, పగడాల రాంబాబు, చెన్న కేశవరావు, బొల్లికొండ నాగేశ్వరరావు ,యరగొర్ల రాధాకృష్ణ, కొయ్యల అచ్యుతరావు, జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో రాబోతున్న కొత్త రెవెన్యూ చట్టం

దమ్మపేట రూరల్ ,జూలై 06 ప్రభాతవార్త :

ఇప్పటి వరకు రెవిన్యూ వ్యవస్థలలోని అనేక చట్టాల రూపకల్పనతో రైతులు ఎన్నో ఇబ్బంధులను ఎదుర్కొంటున్న సంగతి రైతులు మరువక ముందే రైతాంగానికి అవసరమైన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రెవిన్యూ చట్టానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు ఉన్న ధరణి వలన రైతులు అనేక భూసమస్యలను ఎదుర్కొంటున్నట్లు ప్రభుత్వం గ్రహించినట్లు తెలుస్తుంది. దీనిని పూర్తిగా ఎత్తివేసి దాని స్థానంలో పేరు మర్చాలనుకుంటున్నట్లు వార్తలు షికార్లు చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాలలో భూ సమస్యలను అధిగమించడానికి అక్కడి ప్రభుత్వాలు చేపట్టిన పలు అంశాలను ఇప్పటికే రాష్ట్ర ప్రజా ప్రతినిధులు, మంత్రులు అధ్యయనం చేస్తున్నట్లు కొందరు స్థానిక రాజకీయ పరిశీలకులు చర్చించుకుంటున్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలలో చర్చలు జరిపి ఈ విధానం పై క్రొత్తగా రూపకల్పన చేయబోతున్నట్లు సమాచారం. ఈ విధానంలో స్థానికంగా ఉండే తహశీల్దార్లకే గతంలో మాదిరిగా పూర్తి అధికారాలు ఇవ్వనున్నట్లు చట్టాన్ని రూపొందిస్తున్నారని సోషల్‌మీడియాలలో వార్తలు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అన్ని విధాలుగా రైతులకు ఉపయోగకరంగా ఉండేలా క్రొత్త పేరుతో రూపకల్పన చేస్తున్నట్లు వస్తున్న వార్తలలో ఎంతవరకు నిజం దాగిఉందో వేచి చూడాలిమరి.

## మాస్‌లైన్ నాయకులను విడుదల చేయాలి

దమ్మపేట, జూలై 06 ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాస్‌లైన్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. పాలస్తీన ప్రజలపై ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలో శాంతియుతంగా నిరసన చేస్తున్న మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరావు, రాయల చంద్రశేఖర్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్య, ఆర్ మధుసూదన్‌రెడ్డిలను అరెస్టు చేయడం బాధాకరమని వెంటనే వారిని విడుదల చేయాలన్నారు.

# రైతు ఆత్మహత్య కారకులను శిక్షించాలి... రైతు వివాదాలను సత్వర పరిష్కారం చూపాలి....

**కారేపల్లి, జూలై 7, ప్రభాతవార్త :**
రెవిన్యూ లోసుగులను ఆసరా చేసుకుని పేద రైతు భూమిని ఆక్రమించుకొని రైతు ఆత్మహత్యయత్నం కారణమై,న వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ (ఎం) మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం కారేపల్లిలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్‌లు డిమాండ్ చేశారు. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన రైతు పచ్చిపాల భద్రయ్య, లాల్యతండా సమీపంలోని సర్వే నెం. 548/37/అ/4 1.20ఎకరాల భూమి పట్టాదారు పాస్‌బుక్



కలిగిన సాగు భూమిని మాజీ ఆర్టీఐ కమీషనర్ గుగులోత్ శంకర్‌నాయక్ అతని భార్య లక్ష్మీలు ఆక్రమించుకుని పేద రైతు కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. శంకర్‌నాయక్ అతని అనుచరుల ట్రాక్టర్లతో భద్రయ్యకు చెందిన భూమిని దున్నుతూ వేదింపులకు గురి చేశారని, అది తాళ్ళలేక భూమి పోతుందనే వేదనతో రైతు పచ్చిపాల భద్రయ్య చేనులోనే పురుగుమందు త్రాగాడన్నారు. రైతుల భూములను కబ్జాచేసే బడాబాబుల పట్ల అధికారులు ఉదాసీనత వైఖరి వీడాలన్నారు. పచ్చిపాల భద్రయ్యకు ఆత్మహత్యయత్నం కు కారకులను వెంటనే ఆరెస్టు చేసి శిక్షించాలన్నారు. భూమి వివాదాలను రెవిన్యూ తాత్సర్యం చేకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాశ్, వడ్డె అజయ్‌బాబు, సూరబాక ధనమ్మ, లక్ష్మణ్, వై రవి, కే కొండలరావు, చందర్, మంగయ్య, సైదులు, శోభన్, నాగేశ్వరరావులు తదితరులు పాల్గొన్నారు.

# కెవిసిఎం విద్యాసంస్థల స్థలం ప్రభుత్వ స్వాధీనం

**రూ.35కోట్ల విలువైన 14.03 ఎకరాల**

**భూమి భవనాలు ప్రభుత్వ స్వాధీనం**

**వైరా,జులై06,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని కొండబోలు వెంకయ్యచౌదరి మెమోరియల్ విద్యాసంస్థలకు చెందిన సుమారు రూ.35కోట్ల విలువైన స్థలం భవనాలను రాష్ట్ర ప్రబుత్వం ఈ నెల4వ తేదీన స్వాధీనం చేసుకుంది. ఈ విద్యాసంస్థలకు చెందిన స్థలం భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క కీలక పాత్ర పోషించారు. భట్టివిక్రమార్కకు ఇచ్చిన హామీ మేరకు కెవిసిఎం విద్యాసంస్థల చైర్మన్ కొండబోలు రవికుమార్ ఈ ఆస్తులను 4వ తేదీ ప్రభుత్వానికి స్వాధీనం చేశారు. సుమారు రూ.35కోట్ల ఆస్తులను ప్రభుత్వానికి ఇచ్చేందుకు వైరా కెవిసిఎం ట్రస్ట్ సిద్ధమని, గత నెలలోనే కొండబోలు రవికుమార్ ప్రకటించారు. షరతులకు అంగీకరించి ఈ ఏడాది మార్చి5వ తేదీన కెవిసిఎం టెస్ట్ చైర్మన్



కొండబోలు రవికుమార్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ ఆస్తులను విద్యా కార్యక్రమాలకు వినియోగించుకునేందుకు ప్రభుత్వమే అప్పగించాలని నిర్ణయించారు. అయితే ఈ ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వానికి కొన్ని షరతులు విధించారు. వీటికి ప్రభుత్వం అంగీకారం తెలిపింది. వెంటనే ప్రభుత్వం రంగంలోకి దిగి 14.03 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. ఈ కెవిసిఎం సొసైటీకి చెందిన సర్వే నెంబర్ 72ఏలో 13.24 ఎకరాలు, సర్వే నెంబర్ 71ఏలో 0.19 ఎకరాలు మొత్తం 14.03 ఎకరాల స్థలాన్ని భవనాలను ప్రభుత్వ స్వాధీనం చేసుకుంది. వైరా గిర్ధావర్1 వెంకటేశ్వరరావు పంచనామ నిర్వహించగా తహశీల్దార్ శ్రీనివాసరావు ఆస్తుల స్వాధీనానికి సంబంధించిన ఉత్తర్వులను గురువారం జారీ చేశారు. దీంతో రూ.35కోట్ల విలువైన ఆస్తులు ప్రభుత్వానికి లభించాయి. ఈ స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒకటి సమీకృత అంతర్జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటుకు ప్రకటించిన విధంగా ఈ స్థలంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతుంది

## నేడు వైరా లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**వైరా,జులై06,ప్రభాతవార్త:**



వైరా లయన్స్‌క్లబ్ 19వ ప్రమాణస్వీకారం కార్యక్రమం వైరాలోని కామిశెట్టి కళ్యాణ మండపంలో ఉదయం 10గంటలకు జరుగుతుందని క్లబ్ పిఆర్‌వో ఏపూరి రాజారావు, ప్రోగ్రాం చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్‌రావు తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీగా అబ్బూరి రమేష్, ట్రెజరర్‌గా మరికంటి రాంగోపాల్‌ను నూతన ప్రమాణస్వీకారాన్ని ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ ఇమీడియట్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ సిహెచ్.శివప్రసాద్ నిర్వహిస్తారని లయన్స్‌క్లబ్ నూతన సభ్యులను గండ్ర సోమిరెడ్డి ప్రమాణం చేయిస్తారని తెలిపారు. వైరా కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి ప్రమాణస్వీకార ముఖ్య అతిథిగా గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరవుతారని తెలిపారు. అతిథులుగా రీజియన్ చైర్మన్ డాక్టర్ డిపిసిరావు, జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్‌లు పెనుగొండ ఉపేందర్‌రావు, వుండ్రు వరలక్ష్మి, మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## బాబుజగజ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు



**వైరా,జులై06,ప్రభాతవార్త:**
వైరా మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉపప్రధాని బాబుజగజ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్ ఆ నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబుజగజ్జీవన్‌రామ్ స్వాతంత్ర్యసమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్‌లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి అతను బాబుజీగా ప్రసిదిద్దుడు. భారత పార్లమెంటులో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1946లో అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్ని వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, చేపట్టి అందరు మన్ననలు అందుకున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పురపాలక చైర్మన్ సూతకాని జైపాల్, రాష్ట్ర కిసాన్ కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు, పాలేటి నర్సింహారావు, పొదిల హరినాథ్, గంగారావు, రాజశేఖర్, కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఎంపీని కలిసిన మండల నాయకులు



**కారేపలి, జూలై 7, ప్రభాతవార్త :**
ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డిని శనివారం ఖమ్మంలో కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. 2రోజులు ఖమ్మం పార్లమెంట్ పరిధిలో పర్యటన కోసం విచ్చేసిన ఎంపీని నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో కలిసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కారేపల్లి మండల పరిధిలోని పలు సమస్యలపై నాయకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్ళారు. సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రఘురాంరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీ సీటు గెలుపులో మండల నాయకత్వం శక్తి వంచన లేకుండా కృషి చేసిందన్నారు. అనంతరం అందరికి ఎంపీ రఘురాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఉపేందర్, ఎండి యాకుబ్ అలీ, సపావట్ నాగులు, తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భద్రయ్య ఆరోగ్య పరిస్దితి విషమం...

**కారేపల్లి, జూలై 7,, ప్రభాతవార్త :**



కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి రెవిన్యూ పరిధిలోని ఆలియాతండాకు చెందిన రైతు పచ్చిపాల భద్రయ్య తన భూమిని వేరొకరు ఆక్రమించుకొని సేద్యం చేస్తున్నారని, చేను వద్దకు గురువారం ట్రాక్టర్లు దున్నడానికి రాగా ఆపడానికి వెళ్ళిన భద్రయ్య మనస్దాపంతో పురుగుల మందు సేవించి, ఆపస్మారక స్దితిలో ఉండగా, కుటుంబ సభ్యులు ఇల్లందు ప్రభుత్వాస్పత్రికి ఆ తర్వాత ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే భద్రయ్య పరిస్దితి విషమంగా ఉన్నట్లు వైద్యులు సూచించడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి భద్రయ్యను తరలించి, ఐసీయులో చికిత్స అందిస్తున్నారు. రైతు భద్రయ్య పరిస్దితి విషమంగా ఉన్నట్లు డాక్టరు చెప్పారిన కుటుంబ సభ్యులు తెలిపారు. భద్రయ్య భూమిని అన్యాయంగా ఆక్రమించుకొని రైతును ఇబ్బందులకు గురి చేస్తున్న మాజీ ఆర్టీఐ కమిషనర్ గుగులోత్ శంకర్‌నాయక్‌ను వెంటనే అరెస్టు చేసి బాధితుడి భూమిని వెంటనే బాధితునికి ఇప్పించాలని పలు పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఖమ్మం ఎంపీని కలిసిన శ్రీను నాయక్

**కారేపల్లి, జూలై 7, ప్రభాతవార్త :**



ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి పార్లమెంట్ సమావేశాలు విజయవంతంగా పూర్తి చేసుకుని గెలిచిన అనంతరం మొదటిసారిగా శనివారం ఖమ్మం వచ్చిన ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డిని కారేపల్లి కారేపల్లి మండల మాజీ రైతుబంధు కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ శ్రీను నాయక్, ఖమ్మంలో ఎంపీ కార్యాలయంలో ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలోని పలు సమస్యల గురించి ఎంపీతో చర్చించగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వైకుంఠం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలే శరణ్యమంటున్న మాజీ సర్పంచ్‌లు



ఎనుబల్లి, జులై 06, ప్రభాతవార్త

గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు సర్వం ధారబోసి పనులు చేసిన మాజీ సర్పంచ్‌లు తమకు బిల్లులు రాట్లేదంటూ అధికారులు, ప్రభుత్వం తమను పట్టించుకోవడంతో తమకు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. శనివారం పెనుబల్లి మండల సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అనేక మంది సర్పంచ్‌లు తమ సమస్యలను వినతిపత్రం ద్వారా అధికారులకు అందజేశారు. పెనుబల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ డి. అన్నపూర్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖ ద్వారా ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మన ఊరు - మన బడి పనుల ద్వారా స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ఇలా అనేక రకాల పనులను లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు రూపాయి కూడా బిల్లు మంజూరు చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్థోమత ఉన్నా, లేకపోయినా ప్రజలు తమకు సర్పంచ్‌గా అవకాశం ఇవ్వడంతో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా గ్రామాలకు వచ్చిన ప్రతి పనిని ఆర్థిక భారం అయినప్పటికీ భార్యల మెడల్లో పుస్తెలు సైతం తాకట్టుపెట్టి, వడ్డీలకు తెచ్చి అధికారులు ఆదేశించిన సమయానికి పనులు పూర్తి చేసినా బిల్లులు మంజూరు చేయడం లేదంటూ వాపోయారు. పార్టీలకతీతంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌ల బిల్లులను ఆపడం సమంజసం కాదని, సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి, ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచ్‌ల కుటుంబాలను ఆత్మహత్యలే శరణ్యమంటున్న సర్పంచ్‌ల కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పెనుబల్లి తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తేజావత్ తావూనాయక్, పొట్లపల్లి శివశంకర్, సోడే రాంబాబు, రాయపూడి మల్లయ్య, జోనెబోయిన రమణ, ఆళ్ళ అప్పారావు, జోనెబోయిన నాగేశ్వరరావు, మామిడి మైసయ్య, కోమటి ప్రసాద్, దొడ్డపునేని రవి, కనగాల వెంకటరావు, భూక్య ప్రసాద్, కొప్పుల గోవిందరావు, యలమర్తి శ్రీనివాసరావు, తడికమళ్ళ శేఖర్, కోమటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో వన మహోత్సవ ర్యాలీ

## పాల్గొన్న ఎమ్మెల్యే డా. రాఘమయి, అధికారులు





సత్తుపల్లి, జులై 06,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమం సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ గ్రామంలోని రింగ్ సెంటర్ నుండి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మీదుగా జిల్లా పరిషత్ హైస్కూల్ వరకు చేరుకుంది. ఈ వనమహోత్సవ ర్యాలీలో అగ్ర భాగాన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, బెటాలియన్ కమాండెంట్ వెంకట రాములు, ఎంపిడివో సిహెచ్. నాగేశ్వరరావు, హెడ్ మాస్టర్ జయరాజు, వైస్ ఎంపిపి దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన), మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధు మోహన్‌రెడ్డి (మధు బాబు) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, టియుడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బివి. రామారావు, చక్రపు త్రిమూర్తులు, జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఈసీ మెంబర్ ఎస్‌కె. ఖాదర్‌బాబా, ఆ సంఘం బాధ్యులు రాంప్రసాద్, పూరేటి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, వినుకొండ కృష్ణ, కోలగట్ల చెన్నకేశ్వరరావు, కావేటి అప్పారావు, కోటమర్తి రమేష్, కమల్ పాషా, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు ఈ ర్యాలీలో పాల్గొని వచ్చిని చెట్టు ప్రగతికి మెట్టు... మొక్కలు నాటండి ... కాలుష్యాన్ని నివారించండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను ఎమ్మెల్యే డా. రాఘమయి దంపతులు, అధికారులు నాటారు.

**విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన ఎమ్మెల్యే:**

దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్లో మొన్న జరిగిన పదవతరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వైస్ ఎంపిపి దాసరి వెంకట రామిరెడ్డి, దాసరి మధు మోహన్‌రెడ్డిలు ముందుకు వచ్చి నగదు అందించగా, ఎమ్మెల్యే డా. రాఘమయి చేతుల మీదుగా మొదటి ర్యాంక్ సాధించిన వై. లిఖిత , రెండవ ర్యాంక్ సాధించిన రాచమళ్ల భావన శ్రీ. వి. శ్రావ్య, బి. లక్ష్మీ ప్రశాంతిలకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులచే మొక్కలు నాటించడం జరిగింది.

# కాంగ్రెస్ గెలుపులో బీసీల పాత్ర కీలకం

## సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



సత్తుపల్లి, జులై 06,ప్రభాతవార్త:

రాష్ట్రంలో గడిచిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలు కీలక పాత్ర పోషించారని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లిలో శనివారం నియోజకవర్గస్థాయి బీసీ నియోజకవర్గ స్థాయి సమావేశం ఆ సంఘం అధ్యక్షులు దున్నా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో స గానికి పైగా 56 శాతం బీసీ జనాభా ఉన్నారని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేసిన నాడే అన్ని రంగాల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. భవిష్యత్‌లో ఎన్నికల ముందే కులాల వారిగా స్థానిక సంస్థల జనాభా లెక్కలు తీసి ఎన్నికలకు వెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేల శ్రీనివాస్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మరీదు ప్రసాద్, పెనుబల్లి మండల అధ్యక్షులు కె. కమలాకర్, సత్తుపల్లి రజక సంఘం అధ్యక్షుడు ఈరువాడ నాగభూషణం, జిల్లా కార్యదర్శి టోపి శ్రీను, ఆ సంఘం నాయకులు రాములు, మామిళ్లపల్లి సత్యనారాయణ, హమీద్, శ్రీను, మురళీ తదితరులు పాల్గొన్నారు.





**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ట్రైబుల్ ఐటి విద్యార్థులకు ఆర్థిక చేయూత



కల్లూరు, జులై 06, ప్రభాతవార్త

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బాసర ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించిన నలుగురు విద్యార్థులు ఒక్కొక్కరికి రూ. 10 వేల నగదు ఆర్థిక చేయూతనందించి, వారిని సత్కరించారు. తోపుడు బండి ఫౌండేషన్ సాధిక్ అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి షేక్ సాదియా, షేక్ సుమయ్య, బిల్లుపాడు ఉన్నత పాఠశాల నుండి కొల్లిపాక కోటేశ్వరి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి కంచు భవిష్ తదితర విద్యార్థులకు ఆరు సంవత్సరాలకు అయ్యే ఖర్చును తోపుడు బండి ఫౌండేషన్ వారు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోజప్ప, కల్లూరు మండల నోడల్ అధికారి పత్తిపాటి నివేదితో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పసుపులేటి వీరరాఘవయ్య, వ్యాయామ దర్శకుడు బి. బీమా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి పిల్లల మధ్య గౌతమ్ సూర్య జన్మదిన వేడుకలు

### అన్నారుగూడెం అంగన్‌వాడీ కేంద్రాలకు బీరువాలు వితరణ



తల్లాడ, జులై 06, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు మనుమడు దూదిపాళ్ళ రాధిక, లక్ష్మణ్ దంపతుల కుమారుడు గౌతమ్ సూర్య జన్మదిన వేడుకలను శనివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాలకు బీరువాలను వితరణ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లిఖార్జున్‌రావు, మారెళ్ళ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, మారెళ్ళ మోహన్‌రావు, సెక్రటరీ వేణు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో హ్యాండ్ బోరుకు మరమ్మత్తులు

కామేపల్లి, జులై 6 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలో మహాత్మాగాంధీ సెంటర్‌లో హ్యాండ్ బోరు రిపేరుకు రావడంతో శనివారం మరమ్మత్తు పనులు నిర్వహించారు.పంచాయితీ స్పెషలాఫీసర్ బి.తారాదేవి, పంచాయితీ కార్యదర్శి పెంద అనిల్‌కుమార్ సారధ్యంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణలు మర్మమత్తు పనులు నిర్వహించారు.దీంతో ఇక్కడ నీటి సమస్య తొలగిపోయింది.ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిరం పూజారి తాళ్ళూరి జనార్ధన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల స్ఫూర్తితో బిజేపిని బలోపేతం చేయాలి



**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**
భారతదేశం స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన త్యాగధనుల స్ఫూర్తితో బిజేపి పార్టీని బలోపేతం చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ బిజేపి శ్రేణులకు పిలుపునిచ్చారు. భారత జాతిని జాగృతం చేసి గళమెత్తిన మార్గదర్శి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధన కోసం బిజేపి శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి వేడుకలు శనివారం నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామాల నందు మండల బిజేపి పార్టీ ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఆయా గ్రామాలలోని ముఖ్యమైన ప్రదేశాలలో ఆయన మొక్కలను నాటారు. అలాగే, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉపప్రధానమంత్రి, గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఏక్ దేశ్‌మే ధో విధాన్ ధో ప్రధన్ ధో నిషాన్ నహీ చెలేగా అంటూ భారత జాతిని చైతన్య పర్చిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని ఆయన కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజల కోసం నిరంతరం ఉద్యమించిన మహనేత డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ అంటూ ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, పిట్టల సూరిబాబు, బాజా రామకృష్ణ, బొమ్మ వెంకటేశ్వర్లు, కందబోయిన గోపి, జడ కోటేశ్వరరావు, కళ్యాణం నాగేశ్వరరావు, మూడు రమేష్, పొనుగోటి నాగయ్య, దేశబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కల ఆరోగ్య పట్ల జాగ్రత్తలు చేపట్టాలి

### -వెటర్నరీ వైద్యులు వెంకటేశ్వరరావు, టి.సంజయరెడ్డి వెల్లడి



**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**
పెంపుడు కుక్కల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు చేపట్టాలని నేలకొండపల్లి పశువైద్యశాల ఏడిఏ డాక్టర్ బి.వెంకటేశ్వరరావు, మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయ్‌రెడ్డి వెల్లడించారు. జూనోసిస్ దినోత్సవంలో భాగంగా శనివారం నేలకొండపల్లి లోని పశువైద్యశాల నందు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో దాదాపు 25 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ కోసం టీకాలు వేసారు. పశువైద్యశాలకు తీసుకు వచ్చిన పెంపుడు కుక్కలకు, ఇతర

పశువుల యజమానులకు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల గురించి, వాటి వ్యాప్తిని అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వారు వివరించి చెప్పారు. జూనోసిస్ దినోత్సవంను ప్రతి ఏడాది జూలై 6న ప్రపంచ వ్యాప్తంగా జరపుకుంటారని వారు చెప్పారు. దీని ఉద్దేశ్యం ప్రజలలో జంతువుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకేనని వారు చెప్పారు. అలాగే, మంసం, పాలు, ఇతర జంతువులకు సంభందించిన ఆహర పదార్థాల వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, శుభ్రమైన ఆహర అలవాట్లు, వాటి అవసరాన్ని పశువుల పెంపకందారులకు వారు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పశువుల పెంపకందారులు, రైతులు వెన్నపూసల సీతారాములు, యడవల్లి ఉపేందర్, మల్లెబోయిన సత్యనారాయణ, బొల్లం సత్యనారాయణ, గోపాలమిత్రలు జి.నర్సిం హరావు, నరేష్, స్దానిక పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలి

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...



**కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని హరిచంద్రాపురంలో శనివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించిన ఇమ్యూనైజేషన్‌ను ఆరోగ్య విస్తరణాధికారి బానోత్ దూప్‌సింగ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిల్లలు, గర్భిణీలు వ్యాధి నిరోధక టీకాలనుక్రమం తప్పకుండా తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. మురికి నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి ,నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి గిరిజనులను ఆయన చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎస్.రమాదేవి, ఆశా కార్యకర్త అరుణ, అంగన్వాడీ టీచర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

### మల్లెంపాటి సేవలు మరువలేనివి...

**కామేపల్లి,:** జాస్తిపల్లి గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు సేవలు, పోరాట పటిమ మరువలేనివని రైతు సంఘం నాయకులు వింజం నాగభూషణం అన్నారు. శనివారం శ్రీనివాసరావు 3వ, వర్ధంతిని బాదావత్ శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వింజం నాగభూషణం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....మల్లెంపాటి శ్రీనివాసరావు అనేక ఉద్యమాలలో పాల్గొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే వారిని ఆయనపై అనేక కేసులు , దాడులు జరిగిన లెక్కచేయకుండా పని చేశారని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉపతల వెంకన్న, అమంచి అంజయ్య, రాయల వెంకన్న, కనికరపు వీరస్వామి, శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు మోట్లగూడెం సీపీఎం కార్యదర్శి రాములు, సీపీఎం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావద్దు



**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**
విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్.శాస్త్రి వెల్లడించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు నియంత్రణలో భాగంగా శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు స్దానిక పోలీసులు విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రభుత్వ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్.శాస్త్రి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వలన సమాజంలో అనేక రకాల అసాంఘిక చర్యలు ప్రభలంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. మత్తు పదార్థాల నియంత్రణ లోపం కారణంగా ప్రాథమిక స్దాయి విద్యార్థులు కూడా వాటిని వినియోగిస్తున్నారని, ఇటువంటి వాటి పై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎస్సై నాగరాజు, నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.ఆమోస్, కళాశాల అధ్యాపకులు వై.సత్యనారాయణరెడ్డి, కే.భరత్‌కుమార్, పోలీస్ సిబ్బంది రాజేష్, చౌహన్‌సింగ్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రఘురామరెడ్డిని సన్మానించిన బోయిన వేణు



**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**
ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహయం రఘురామరెడ్డి ఎంపిగా ఎన్నికైె తర్వాత తొలిసారి ఖమ్మం పట్టణం లోని జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యాలయం కు వచ్చిన సందర్భంగా శనివారం జిల్లా కాంగ్రేస్ ఓబిసిసెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు కల్సి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహయం రఘురామరెడ్డికి ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అంతేకాక, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదుకు కూడా ఆయన శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ఎస్సీసెల్ పాలేరు డివిజన్ మాజీ అధ్యక్షుడు సూరేపల్లి రవి పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణ లబ్ధిదారులను గుర్తిస్తాం...

**కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం నెమలిపురి గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభను అనతి కాలంలోనే నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణలబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని ఆ పంచాయితీ కార్యదర్శి కే.కోటేశ్వరరావు శనివారం తెలిపారు. మరుగుదొడ్లను నిర్మించుకున్న లబ్ధిదారులను గుర్తించి వారికి మంజూరైన డబ్బులను చెక్కుల రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. కొందరు తనపై చేస్తున్న ఆరోపణల్లో ఎంత మాత్రం వాస్తవం లేదన్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడలేదని అన్నారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగానే అర్ధరహిత ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అబండాలు వేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి





**రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్**

**ఖమ్మం, జులై 6,ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ అన్నారు. శనివారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో 75వ వన మహోత్సవం పురస్కరించుకుని అటవీ ముఖ్య అధికారిణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు మానవాళికి మనుగడకు ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చని ఖమ్మంజిల్లా పచ్చని తెలంగాణకు మనం ప్రతినబూనాలన్నారు. వన మహోత్సవంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్ద్ విక్రమ్‌సింగ్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాకు వన మహోత్సవంలో భాగంగా 31.06లక్షల మొక్కలు నాటుటకు ప్రభుత్వం లక్ష్యం ఇచ్చిందన్నారు. ఇట్టి లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా సాధించుటకు ప్రణాళికబద్దంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని అటవీ అధికారి అన్నారు. ఈ సందర్భంగా అటవీ బీట్ అధికారి వి.సాంబయ్య అడవుల్లో పెరిగే చెట్ల విత్తనాలను ప్రదర్శించి, అటవీ ఉత్పత్తులు వాటి ప్రయోజనాలపై అధ్యాపకులు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి, కళాశాల అధ్యాపకులు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంప˘తులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# గిరిజనులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలి

**-విషజ్వరాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలి**

**-విస్తృతంగా శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**





**చర్ల, ప్రభాతవార్త :**

గిరిజన గ్రామాలలో వర్షాభావ పరస్థితుల దృష్ట్యా డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నందున సంబంధిత వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి గిరిజనులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని, అలాగే గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. శనివారం చర్ల మండలంలోని సత్యనారాయణపురంలో ఇంటింటికి తిరిగి శానిటేషన్‌కు సంబంధించిన పనులను ఆయన పరిశీలించిన అనంతరం పీవో మాట్లాడుతూ .. వర్షాకాలంలో ఇంటి ముందు వీధులలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు విజృంహాభిస్తాయని, అందుకు సంబంధిత పంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటి ముందు పాత టైర్లు గాని, కూలర్లు గాని, తొట్టిలలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పారబోసేలా ప్రజలకు తెలియజేయాలని, అలాగే వీధులలో ఇంటి లోపల దోమల వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, స్ప్రే చల్లించాలని అన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి ముందు నీరు నిల్వ ఉండే వస్తువుల ఏపీ ఉంచకూడదని, ఆరుబయట నీరు నిల్వ ఉన్నచోట వెంటనే పంచాయతీ సిబ్బందికి తెలియజేసి దోమల మందు పిచ్చికారి చేయించాలని అన్నారు. అలాగే కాచి వడపోసిన నీటిని తాగాలని అన్నారు. అనంతరం కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులతో మాట్లాడి వైద్యశాలలో అందుతున్న సేవలను అడిగి తెలసుకున్నారు. గ్రామాలలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్న వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో డిఎం హెచ్‌వోకు ఫోన్ ద్వారా సంప్రదించి కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీరు బాగాలేదని డెంగ్యూ, మలేరియా కేసులు అధికంగా ప్రబలుతున్న, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు కూడా సరైన వైద్యం అందడం లేదని సిబ్బందిపై శాఖ పరమైన చర్య తీసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం డెంగ్యూ వ్యాధి సోకిన పేషంట్ల ఇంటికి వెళ్ళి సరైన వైద్య పరీక్షలు చేయించుకుని, క్రమం తప్పకుండా మందులు వాడాలని, అలాగే ఇంటి బయట ఇంటి లోపల దోమల మందు పిచికారి చేయించుకోవాలని వారిని సూచించారు. సంబంధిత వైద్య సిబ్బంది డెంగ్యూ వ్యాధి ప్రబలిన గ్రామాలలో ప్రతి ఇంటికి దోమల మందు పిచికారి, ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు ఏసి ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేసి డెంగ్యూ, మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. సంబంధిత జిల్లా వైద్యాధికారి సమస్యాత్మక మండలాలు, గ్రామాలలో తప్పనిసరిగా దోమల మందు పిచికారి, క్లోరినేషన్ చేయించాలని అన్నారు. విది నిర్వహణలో అశ్రద్ధ వహించిన జూనియర్ పంచాయతీ సెక్రటరి ఉదయ్‌కుమార్‌కు శోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీపీవోకు ఆదేశించారు. అనంతరం కత్తిగూడెం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బోధిస్తున్న మూల్యాంకమును పరిశీలించి పిల్లల చేత అక్షరాలు రాయించి మూడో తరగతి, 4వ తరగతి, 5వ తరగతి పిల్లలకు వారికి అర్ధమయ్యే రీతిలో అక్షరాలు నేర్పించాలని, లెక్కలు కూడా చెప్పాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అనంతరం పిల్లలను మూల్యాంకములో వారి యొక్క నైపుణ్యాలను పరీక్షించి వారిని పెన్నులు, నోట్‌బుక్కులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో చర్ల ఎంపీడీవో ఈదయ్య, ఎంపీవో ఎస్కే వలి, సీడీపీవో చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి

**-ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి**

**-జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త ::**



రాబోయే వర్షాల దృష్ట్యా భద్రాచలం వద్ద గోదావరి నది వద్ద నీటిమట్టాన్ని పరిశీలిస్తూ పెరిగే క్రమంలో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ అధికారులను సూచించారు. శనివారం కూనవరం రోడ్డులో నూతనంగా నిర్మితమవుతున్న కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు. అధికంగా వర్షాలు పడి వరదలు సంబవిస్తే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికైనా సన్నద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం విస్తా కాంప్లెక్స్ వద్ద స్లూయిస్ ప్రాంతాన్ని పరిశీలించారు. కరకట్టపై అధికారులకు పలు సూచనలు చేశారు.

**–పోలీసు స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్**

రాబోయే వర్షాల దృష్ట్యా గోదావరి నది పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ భద్రాచలం పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. పోలీసు స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో నమోదైన పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణా, గుట్కా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్, భద్రాచలం సీఐ సంజీవరావు, ఎస్సై ఇన్స్‌పెక్టర్ నాగరాజు, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, ఎస్సై విజయలక్ష్మి పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం నిర్మించిన షెడ్ ప్రారంభం

**-ప్రారంభించిన ఈవో ఎల్.రమాదేవి**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలో, దేవస్థానం చుట్టూరు భక్తుల సౌకర్యార్థం జీఎంఆర్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించి షెడ్డును శనివారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్.రమాదేవి మాట్లాడుతూ .. జీఎంఆర్ యాజమాన్యం రూ.కోటి వ్యయంతో షెడ్డును నిర్మించడం వలన భక్తులు ఎండ, వర్షానికి గురికాకుండా ఉండేందుకు పాటుపడుతుందని, ఇంతటి బృహత్కర కార్యం చేపట్టిన జీఎంఆర్‌కు దేవస్థానం తరుపున అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ గంగాధర్, జీఎంఆర్ మేనేజర్ శ్రీనివాస్, కాంట్రాక్టర్ రామకృష్ణరాజులు పాల్గొన్నారు.